# పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి



9లో...

**జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వరంగల్ జిల్లాలో పకడ్బందీగా నిర్వ హించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 28, నవంబర్ 2023 | 16 పేజీలు




వివరాలు 2 లో..

- అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి
- కరెంటు కావాలా ... ? కాంగ్రెస్ కావాలా ?
- ధరణి తీసేస్తే దళారి వ్యవస్థ వస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్

# దుర్మార్గపు కాంగ్రెస్‌ను ప్రజలు... శిక్షించాలి

- నిజమైన అభివృద్ధి జరగాలంటే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- డిసెంబర్ 3 తరువాత సౌభాగ్య లక్ష్మీ అమలు
- ఏటూర్‌నాగారంలో బస్సు డిపో ఏర్పాటు చేస్తాం
- కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం
- జనవరిలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్‌లు పంపిణీ
- అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం పంపిణీ
- మోడీ ప్రియమైన ప్రధాని కాదు, పిరమైన ప్రధాని

*ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు సోమవారం ఏటూర్ నాగారం మండల కేంద్రం లోని క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు రోడ్డు షోలో పాల్గొ న్నారు. రోడ్డు షోలో భాగంగా బస్టాండ్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. డిసెంబర్ 3 వ తేదీ తరువాత కోడళ్లకు కేసీఆర్ శుభవార్త చెబుతానని 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరికీ కొత్త పథకాన్ని అమలు చేస్తామని దాని పేరే సౌభాగ్య లక్ష్మీ అని నెలకు రూ. 3 వేలు వారి ఖాతాలో వేస్తామని కేటీఆర్ అన్నారు. ములుగు నియోజకవర్గం నిజమైన అభివృద్ధి జరగాలంటే బడే నాగ జ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. దుర్మా ర్గపు కాంగ్రెస్‌ను ప్రజలు శిక్షించాలని కాంగ్రెస్ ఒక చెత్త పార్టీ అని దుయ్యబట్టారు.



# ఉద్యమ ముసుగులో రాష్ట్రాన్ని దోపిడి చేసిన... కేసీఆర్



2 పేజీలో...

- హరీష్‌రావు దురుసు మాటలతో రైతుబంధు ఆగిపోయింది
- దొరల ప్రభుత్వాన్ని గద్దె దించుదాం
- విద్యార్థుల జీవితాలతో కేసిఆర్ చెలగాటం
- సాదించుకున్న తెలంగాణలో ఒక్క కేసిఆర్ కుటుంబానికి మాత్రమే ప్రయోజనం దక్కింది.
- మరిపెడ బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

*మరిపెడ,నవంబర్27,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల దశాబ్దాల కల సోనియాగాంధి నేరవేర్చారని నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి దగా చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హరీష్‌రావు దురుసు ప్రవర్తనతోనే రైతులకు రైతుబంధు రాకుండా పోయిందన్నారు. కేంద్రంలో అధికారం పోయిరా పర్వాలేదని 1200మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలు, తెలంగాణ తల్లుల కడుపుకోత చూడలేక సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే రాష్టం కేసిఆర్ కుటుంబ కబంధ హస్తాల్లో బంధీ అయిపోయిందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాదించుకుంటే నీళ్లు, నిధులు, నియామకాలు, దక్కుతాయని పోరాడి సాదించుకోవడం జరిగిందన్నారు. సాదించుకున్న తెలంగాణలో ఒక్క కేసిఆర్ కుటుంబానికి మాత్రమే ప్రయోజనం దక్కిందన్నారు. నిధులు వారికే దక్కాయని నియామకాల ఊసే లేదని, నీళ్ల వారి పంటపొలాలకు దక్కాయని ఆరోపించారు. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దీనికి నైతిక బాధ్యత కేసిఆర్ కుటుంబం వహించాలన్నారు. డబుల్‌బెడ్‌రూం అన్న కేసిఆర్ ఎక్కడ ఇచ్చారో చూపాలన్నారు. 100తప్పులు జరిగాయని ఇక శిశుపాలునికి పట్టిన గతి పడుతుందన్నారు. రాష్టంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి ఉద్యోగాలు లేక రోడ్డున



# అభివృద్ధి చేశాను.... అవకాశమివ్వండి

8 పేజీలో...

- ఓటు హక్కును సరైన విధంగా వినియోగించుకోవాలి
- అసత్యపు ప్రచారాలు నమ్మొద్దు... ఆగం కావద్దు..
- 60వేల భారీ మెజార్టీ ఖాయం
- కరోనా ఆపత్కాలంలో అలుపెరుగని సేవలు చేశా
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

గత 40 ఏండ్లుగా ప్రజలే నా కుటుం బంలా భావించి నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేశానని గ్రామీణ మంచినీటి, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి,

# 'పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

8 పేజీలో...



- నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- పోలింగ్ అనంతరం ఈవీఎంల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల

# ఉద్యమ ముసుగులో రాష్ట్రాన్ని దోపిడి చేసిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి :

ఉన్నారని వారికి ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారని తెలిపారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే మీ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఎప్పటికి ఉండదని వారంతా అడవిలోకి పోయి తుపాకులు పట్టి నాయకులపై దండెత్తె పరిస్థితి దాపు రిస్తుం దని అన్నారు. 1200మంది విద్యార్థులు త్యా గాలు చేస్తే వచ్చిన తెలంగాణలో కేసిఆర్ కుటుంబం బోగభాగ్యాలు అనుభవిస్తున్నారని ఆరో పించారు. ప్రజలకు సేవ చేయాల్సిన ముఖ్య మంత్రి సచివాలయానికి రాకుండానే ఫామ్ హౌస్‌లో ఉంటూ ఎందుకు జీవితం గడుపు తున్నారని అన్నారు. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దుర్విని యోగం చేయ డమే కాకుండా దోచు కుంటు న్నారని ఆరో పించారు. ఈ ఎన్నికల్లో కేసిఆర్ నమ్ముకున్నది మద్యం, డబ్బు పంపిణీ అన్నారు. ఇలాంటి మత్తులో ప్రజలు మునగవద్దని, గడీల దొరల పాలన బొంద పెట్టాలన్నారు. యువ వికాస్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇవ్వడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వృద్ధు లకు, ఒంటరి మహిళలకు, బిసి కార్మి కులకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు,



దివ్యాంగులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వడం జరుగు తుంద న్నారు. ఈ ఎన్నికల్లో దోపిడి ప్రభు త్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వం కోసం కాంగ్రెస్‌ను గెలిపించా లని కోరారు. మరిపెడ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని హామి ఇచ్చారు. కౌలు రైతులకు రైతుబంధు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రైతులకు 24గంటల కరెంట్ అందించే బాధ్యత నాదన్నారు. ఈ బహిరంగ సభలో మాజీ ఎంపి రామ సహాయం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపి బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే వేం నరేం దర్‌రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి, మహబూ బాబాద్ నియోజకవర్గ అభ్యర్థి మురళి నాయక్, నెహ్రూనాయక్, బానోత్ రాధ, యుగంద ర్‌రెడ్డి, మెరుగు సత్య నారాయణ, విజయమోహన్‌రెడ్డి, శ్రీనివాస్,



విజయసారధి, ఎన్.సుధాకర్‌రెడ్డి, రఘువీరారెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, అంబరీష, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా
# ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:




ఈ నెల 30వ తేదిన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధకారి వికాస్‌రాజ్ ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై మీడియా కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వాహణ ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణి, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణి, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు మాక్ పోలింగ్, ఈవీఎంల తరళింపు కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని అన్నారు.

# దుర్మార్గపు కాంగ్రెస్‌ను ప్రజలు శిక్షించాలి

మొదటి పేజీ తరువాయి :




24 గంటల కరెంటు కావాలా ...? కాంగ్రెస్ ... కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అడగ కుండానే ములుగు జిల్లాను ఏటూర్‌నాగారం రెవెన్యూ డివిజన్‌ను, ములుగు మెడికల్ కళాశాలను మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించిన తరువాత ఏటూర్ నాగారంలో బస్ డిపో, కమలాపూర్‌లో బిల్ట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, మోడీ ప్రియమైన ప్రధాని కాదని, పిరమైన ప్రధని అని ఎద్దేవా చేశారు. జనవరిలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లను అంద జేస్తామని అన్నారు. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవాందరికీ ఎల్ఐసి ద్వారా రూ. 5 లక్షల భీమా సౌకర్యం అందజేస్తామని అన్నారు. కేటీఆర్ వలన తెలంగాణ భారత దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని కొనియాడారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ ములుగు జిల్లాలో రెండురోజులుండి



జిల్లాలోని సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎరువులు, విత్తనాల కోసం రైతులు లైన్లలో నిలుచునే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఎలక్షన్ కమిషన్‌కు రైతు బంధు ఆపాలని లెటర్ రాశారని, రైతు బంధు కొత్త పథకం కాదని, 11 సార్లు రైతు బంధు డబ్బులు రూ. 73 వేల కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, 12వ విడత రైతు బంధు పథకానికి అడ్డు పడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు, రైతు బంధు బీఆర్ఎస్ పార్టీ అందజేసిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి 3 గంటల విద్యుత్ చాలంటున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతు బంధు దుబారా అంటున్నాడు. భట్టు విక్రమార్క ధరణి తీసేసి పట్వారి వ్యవస్థ భూమేత తెస్తానంటున్నాడని, ధరణి తీసేస్తే దళారి వ్యవస్థ వస్తుందని కాంగ్రెస్‌పై మండి పడ్డారు. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటున్నారు. 55 ఏళ్ల దేశాన్ని పాలించిన వారు కరెంటు ఇవ్వలేదు, రైతు బంధు, రైతు భీమా, సాగునీరు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబాకరక్, తదితర సంక్షేమ పథకాలు ఏమీ ఇవ్వకుండా ఒక్క ఛాన్స్ ఇవ్వమనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ మార్పు కావాలి మార్పు కావాలి అంటున్నారు 6 నెలలకో ముఖ్యమంత్రిని మార్చడమా అని విమర్శించారు. భారత దేశ చరిత్రలో 70 ఏళ్లలో రైతుల గురించి ఆలోచించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే ఒక్క కేసీఆర్ మాత్రమే అని అన్నారు. 3వ సారి ముఖ్యమంత్రి కేసీఆర్, 3వ నెంబర్




కారు గుర్తు, 3వ తారీకు విజయం బీఆర్ఎస్‌దే, ములుగు గడ్డపై 3 వ తారీకు దుమ్ము లేపాలి అంటూ ప్రజలను ఉద్దేశించి భావోధ్వేగంగా ప్రసంగించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు, జిల్లా ఎ స్పీ గౌష్ ఆలం, ఎఎస్పి సంకీర్త్ ఆధ్వర్యంలో కట్టు దిట్టమైన భద్రతను కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు, ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, ఎంపిటిసీలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, అల్లి సుమలత శ్రీనివాస్, వలీబాబా, తాడూరి రఘు, రాంనర్సయ్య, గండేపల్లి నర్సయ్య, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసుల కవాతు

మునగాల, ప్రభాతవార్త :



మండల పరిధిలోని తాడ్వాయి, మావరం గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు సోమవారం కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిస్సా ఆర్మ్యాండ్ బలగాలతో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కవాత్తు నిర్వహించినట్లు సీఐ వీరరాఘవులు ఎస్సై లోకేష్ తెలిపారు. ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఘర్షణకు పాల్పడితే కేసులతో పాటు చర్యలు తప్పవన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:

తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం 36వ రోజు నిర్వఘ్నం కొనసాగింది. సోమవారం కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు పుట్టినరోజు సందర్భంగా చందర్‌రావు, కొమరబండ వాస్తవ్యులు వంగవీటి జశ్రిత పుట్టినరోజు సందర్భంగా దాతలుగా వంగవీటి నాగరాజు, లోకేష్‌లు, మరొక దాతలుగా అనంతగిరి వాస్తవ్యులు సాధు బ్రహ్మానందం-గాయత్రి, వారి కకుమార్తె నాగ ప్రేమికలు నిలిచారు. సుమారుగా 250 అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పాలిక నరసింహారావు, ఈదుల యాదగిరి, గాదంశ్రీను, సతీష్, ఆశీర్వాదం, కొమెర వెంకన్న, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం



గార్ల, నవంబర్27 ప్రభాతవార్త

మండల పరిధి మర్రిగూడెం, పుల్లూరు శివాలయాల్లో, మండల కేంద్రంలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం సాయంత్రం, సోమవారం తెల్లవారుజాము నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్తీమాసోత్సవాలలో భాగంగా కార్తిక మాసంలోని కార్తికపౌర్ణమి శివుడికి ఎంతో ఇష్టమైన రోజు సోమవారం రావడంతో తెల్లవారు జామునే మండలంలో శివుని ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. మహిళలు తెల్లవారు జామునే తలంటు స్నానాలు ఆచరించి మండల కేంద్రం, మర్రిగూడెం శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరున్ని దర్శించుకున్నారు. గార్ల, మర్రిగూడెం, పుల్లూరు శివుని ఆలయంలో ఆలయ అర్చకులు పార్వతీ పరమేశ్వరుడిని పూలమాలలు, పట్టు వస్త్రాలతో వైభవంగా అలంకరించి గోత్రనామార్చాన, రుద్రాభిషేకాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భవానిసమేత రామలింగస్వామి ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రోత్సరణలతో భక్తులతో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయం ఆవరణంలో మట్టిదీపాలలో వత్తులు వేసి శివలింగాకారం, శివపార్వతుల ఆకారం, ఓంకారం రూపాలలో దీపాలను వెలిగించి దీపోత్సవం ఘనంగా నిర్వహించి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకొని, కుటుంబాలను ఆరోగ్యంగా, ఆర్థికంగా సుఖశాంతులతో ఉండేవిధంగా చూడాలని ఆపరమేశ్వరుడిని కోరుకున్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మా.. దీపంజ్యోతి మహేశ్వర దీపేనా సాద్యతే సర్వం. సంధ్యాదీపం నమోస్తుతే. మహావిష్ణువుతో సమానమైన దేవుడు, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాస ం లేదని పండితులు అంటారని అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో టిటిడి ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం



గార్ల, నవంబర్27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణ ం ఆదివారం రాత్రి భక్తుల నామస్మరణాలతో ఘనంగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా కార్తిక పౌర్ణమి పర్వధినం సందర్భంగా తెల్లవారు జామున 4గంటలకు అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ స్వామివారికి ఆలయ ఆవరణంలోని కోనేటి గంగాజలంతో అభిషేకించి ప్రత్యేక అబిషేకాలు భక్తులతో జరిపించారు. అభిషేకాలు, గోత్రనామార్చాన చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతులను అలంకరించారు. రాత్రి కళ్యాణమండపంలో కళ్యాణతంతులో దంపతులు పీటలమీద కూర్చోగా వేదపండితులు, ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీన్‌కుమార్ శర్మ, రామాయణం రామాచార్యులుస్వామి సన్నాయి వాయిద్యాల నడుమ వేదమంత్రాలు ఉచ్చరించరించగా కన్నుల పండుగగా కళ్యాణ తంతు జరిపించారు. హర హర మహదేవ శంభోశంకర అంటు భక్తులు నామస్మరణం జపించారు. ఈకార్యక్రమంలో టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో ఆగమాగమైన నిరుద్యోగ యువత జీవితాలు




గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:

స్వరాష్ట్రంలో నీళ్ళు, నిధులు, నియామకాలే లక్ష్యంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం నియామకాలు చేపట్టక నిరుద్యోగుల, యువత జీవితాలను నాశనం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బంగారు తెలంగాణను చేస్తానని మద్యం, బెల్టుషాపులకు ఇష్టారాజ్యంగా అనుమతులనిచ్చి మద్యం తెలంగాణగా మర్చారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేసి లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, సంక్షేమం అంటు మాయగారథ మాటలతో అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి కాలంగడిపి మోసం చేశారన్నారు. రాష్ట్రంలో కుటుంబానికి పదవిలాంటి ఉద్యోగాలను నింపుకొని కోట్ల ఆస్తులను కూడగట్టి యువతను, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేశారనిమండిపడ్డారు. ఇప్పటికైనా చైతన్యం రవాలరని మార్పుతెచ్చుకోవాలని, అందుకు ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగంరమేష్, మాగం లోకేష్, బట్టు వీరన్న, కట్టెబోయిన పిచ్చయ్య, గుగులోత్ భీమ్లా, వల్లాకోటి, పొన్నం వెంకటేశ్వర్లు, గుగులతో సక్రు, యశ్వంత్, తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక


**PUBLIC NOTICE**

The General Public are hereby notified that my client is intending to purchase to purchase the under mentioned property From **Shri. Arvind Vannala**, son, of **Sriramulu Vannala,** resident of # C-1, Manjeera Residency, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500033, Telangana State, India, and has paid advance sale consideration:

**SCHEDULE OF PROPERTY**

All that the open land bearing: **Land Full Address, Area in Acres/ Square Yards :** SY # 390,393/A2, admeasuring **Ac 2.00 Gts.** Situated at Bhattupalli Road, Ursu Village, Warangal. SY # 357/3, admeasuring **Ac.1.23 Gts.** Situated at Bhattupalli Road, Warangal. SY #99E, Plot No.14, admeasuring **563 Sq. Yards.** Situated at Prakashreddy pet, Hanamkonda. SY #.935 admeasuring **1922 Sq. Yards.** Situated at padmakshi Road, Hanamkonda. SY #952/3, admeasuring **834 Sq. Yards.** Situated at padmakshi road, Hanamkonda. SY #13,14,89,90 admeasuring **Ac. 43.06 Gts.** Situated at Kothamolgara, Pathamolgara, Buthpur Mandal Mahabubnagar Dist. SY.NO.61,62,64 admeasuring **Ac 18.38 Gts,** Situated at Patha Molgara, Buthpur Mandal, Mahabubnagar. SY.NO.531,532 admeasuring **Ac 11.23 Gts,** Situated at CHATANPALLY VILLAGE, SHADNAGAR MANDAL, RANGAREDDY DIST. SY.NO. 531, 532 admeasuring **Ac 2.21 Gts,** Situated at CHATANPALLY VILLAGE, SHADNAGAR MANDAL RANGAREDDY DIST.

Any person/persons having any objection for the sale transaction may contact the undersigned with relevant documents within one week from today. Any objection made thereafter will not binding my clients.

**Sd/- Dasari Prem Sagar**
**Advocate**
Road No 4, Advocates Colony,
Hanumakonda.
**Cell : 9849261500**





గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:

ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ హరిప్రియానాయక్ గెలుపును కాంక్షిస్తు ముల్కనూరు పంచాయితీలోని బుడగజంగాలకు చెందిన 50కుటుంబాలు, మర్రిగూడెం, మద్దివంచ గ్రామపంచాయితీ,లకు చెందిన కాంగ్రెస్‌పార్టికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టిలోకి చేరినట్లు మండల బిఆర్ఎస్ పార్టి తెలిపింది. బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామశ్శాఖ అద్యక్షులు పుల్లూరు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సలీం, బిఆర్ఎస్ ఉద్యమకారుడు దేవిలాల్ ఆద్వర్యంలో 50మంది బుడగజంగాల కుటుంబాలు సోమవారం మాజీఎంపి అజ్మీర సీతారాం నాయక్, డాక్టర్ రంచందర్‌నాయక్ సమక్షంలో, గార్ల ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మర్రిగూడెం సర్పంచ్ భూక్య బుజ్జి ఆద్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో వేర్వేరుగా బిఆర్ఎస్ పార్టిలో చేరారు. ఈసందర్భంగా పార్టిలో చేరిన వారికి వారు బిఆర్ఎస్ పార్టి కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆద్వర్యంలో జరిగిన అభివృద్దిని చూసి పార్టిలోకి ఆకర్షితులు అవుతున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టి అత్యధిక సీట్లు సాధించి తిరిగి కెసిఆర్ ఆద్వర్యంలో 3వసారి హట్రిక్ కొట్టనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టిలో చేరినవారిలో మాజీసర్పంచ్ భూక్య రాందాస్, మూడుహరి, మాజీవార్డు సభ్యులు మోజి, బోడా వీరన్న, జాటోత్ ప్రవీణ్, డీజెచిన్న, రామ్‌సింగ్, ప్రసాద్, వినోద్, శంకర్, బాబులాల్, తదితరులున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు -మండలంలో శ్రీధర్‌బాబుకు జన నీరాజనం**



**మల్హర్‌రావు, నవంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధం ^బాబు అన్నారు. సోమవారం మండలంలోని కొండంపేట, ఇప్పలపల్లి, పెద్దతూండ్ల, శాత్రజ్‌పల్లి, చిన్నతూండ్ల, తాడిచర్ల గ్రామాలలో మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్ర ఆడపడచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6గ్యారంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు ఇస్తామని, మహలక్ష్మీ పథకం కింద నెలకు రూ.2,500, 400లకే గ్యాస్ సిలీండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా రూ.2లక్షల రుణమాఫీ, ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్, గృహజ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లులేని వారికి ఇంటి స్థలం, 5లక్షలు, ఉద్యమకారులకు 200గజాల ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు 5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు వితంతులకు రూ.4,000 నెలవారీ ఫించన్, రూ.10లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈపథకాలను అమలు చేస్తామని హమీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు.

**-చిన్న కాళేశ్వరాన్ని చిన్న చూపు చూస్తున్నారు..**

కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆప్రాజెక్టును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని హమీ ఇచ్చారు.

**-రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించిన పార్టీ కాంగ్రెస్**

విద్యుత్ సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీధర్‌బాబు అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసిఆర్ చెప్పుకోవడానికి పథకాలు ఏమీలేక కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార జియింట్ సెక్రటరీ రమ్యారావు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్‌లు ఒన్న తిరుపతి రావు, బొమ్మ రమేష్ రెడ్డి, నాయకులు మందల రాహూల్, బొబ్బిలి రాజు, మేనం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

**-యామన్‌పల్లిలో ర్యాలీ నిర్వహించిన సోమ శాంత కుమార్**

**మహముత్తారం, నవంబర్ 27, ప్రభాతవార్త**

పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు సాగాలని పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ మ్యానిఫేస్టోను క్లుప్తంగా వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మారుమ్రోగిన కాళేశ్వర క్షేత్రం

**-జనసంద్రమై కార్తీక శోభను సంతరించుకున్న కాళేశ్వరం**
**-భారీగా తరలి వచ్చిన భక్తజనం**
**-అధ్యాత్మికతతో పరిఢవిల్లిన కాళేశ్వరం**






**కాటారం (కాళేశ్వరం), నవంబర్ 27, ప్రభాతవార్త**

శివకేశవులకు ప్రతీపాత్రమైన కార్తీక పౌర్ణమి సోమవారం రావడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తజనంతో కిక్కిరిసి పోయింది. వేకువ జామునుండే భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చి ప్రతివేణీ సంగమ గోదావరి నదిలో పుణ్యస్నానాలను ఆచరించి పరమశివున్ని దర్శించుకొని పులకించి పోయారు. ఎన్నడూ లేనివిధంగా భక్తులు అంచనాలకు మించి కాళేశ్వరంకు తరలి వచ్చారు. తెలంగాణకు సరిహద్దు రాష్ట్రాలైన మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శివసత్తులు గోదావరి నదిలో సైకత లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూనకాలతో తులతూగారు. ఉసిరి చెట్లకింద మహిళలు కార్తీక దీపాలను, లక్షవత్తులను, పిండి ప్రమీదలతో దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. త్రివేణీ సంగమ తీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై పంచరత్న హరతులలో భాగంగా మంగళహరతిని ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ ఎస్.మహేష్, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, వేదపండితులు కృష్ణమూర్తి, ప్రశాంత్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## పుట్ట మధు గెలుపొందాలని కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు

**-స్వామి వారిని వేడుకున్న బిఆర్ఎస్ నాయకురాలు రత్న సౌజన్యరెడ్డి**



**కాటారం(కాళేశ్వరం), నవంబర్ 27, ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి సందర్భంగా కాళేశ్వరం ఆలయంలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక సోమవారం పర్వదినాన కాళేశ్వరంలోని త్రివేణి సంఘమ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయంలో పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పట్టు మధూకర్ భారీ మెజార్టీతో గెలువాలని, అదేవిధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వేడుకున్నట్లు ప్రకటించారు.

## పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ గుండెపోటుతో మృతి

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**కాటారం, నవంబర్ 27, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని మాజీ సింగిల్ విండో ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు జాగరి పెంటయ్య సోమవారం తెల్లవారు జామిన గుండెపోటుతో మరణించారు. కాగా పెంటయ్య మృతదేహనికి ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో కమిటీ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ కండువా వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ సంతాపం వ్యక్తం చేశారు. వారితో పాటు శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, నాయకులు గుడిపాటి రమేష్ రెడ్డి, రాజు నాయక్, శనిగరం ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ షాట్‌సర్క్యూట్

**చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోనిజోజిపేట నారాయణతండా గ్రామంలో విద్యుత్ షాట్‌సర్క్యూట్ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో గత కొంత కాలంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయన్నారు. వాటిని సరిచేయాలని అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోలేదన్నారు. ఇదే క్రమంలో వరికోత యంత్రం తాకడం వల్ల షాట్‌సర్క్యూట్ జరిగిందన్నారు. దీంతో గ్రామానికి చెందిన పసమూరి శోభన్‌బాబు ఇంటితో పాటు గ్రామంలోని పలువురి ఇండ్లలో షాట్‌సర్క్యూట్ జరిగి ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయాయన్నారు. అధికారులు స్పందించి వ్రేలాడుతున్న తీగలను సరిచేయాలని లేనిపక్షంలో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారన్నారు.

# ఎన్నికల వేళ అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**- వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్**



ప్రభాతవార్త- బాలసముద్రం:

ఎన్నికల వేళ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను ప్రశాంతంగా ముగించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ అధికారులకు సూచించారు. గురువారం రోజున జరగబోయే శాసన సభ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకుగాను పోలీసులు నిర్వర్తించాల్సిన విధులపై వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులతో వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల రోజున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యంగా పోలీస్ అధికారులు ఎన్నికల సామాగ్రిని స్ట్రాంగ్ రూంల నుండి ఎన్నికల కేంద్రంలోనికి తరలించడంతో పాటు ఎన్నికల అనంతరం ఎన్నికల సామాగ్రిని తిరిగి స్ట్రాంగ్ రూంలకు సక్రమంగా చేర్చే వరకు ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకుగాను పోలీస్ అధికారులు ఎన్నికలు జరిగే ప్రదేశాల్లో ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని, ప్రధానంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించి వారిపై నజర్ పెట్టడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని. అలాగే ఓటర్లను ప్రలోభపెట్టేవారిపై నిఘా పెట్టాలని, ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లుగా గుర్తిస్తే వాటి సాక్ష్యాధారాలతో సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినట్లుగా నిర్ధారణ జరిగితే తక్షణమే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారీ, సీతారాం, అదనపు డీసీపీ రాగ్యానాయక్‌తో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేటితో ప్రచారానికి స్వస్తి

**-గెలుపుపై ఎవరి ధీమా వారిదే**

**-పరకాలలో త్రిముఖ పోటీ**

**-ఓట్ల సర్వేలో మునిగిన నేతలు**

(పరకాల-ప్రభాతవార్త)

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రంతో ముగియనుంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఆయా పార్టీల అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా బిజిబిజీగా గడిపారు. గెలుపే లక్ష్యంగా పార్టీలు ఎన్నికల ప్రచారంలో తమదైన శైలిలో ఓటర్లను ఆకర్షించాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఇన్ని రోజులు ప్రచారంలో బిజిబిజీగా కడిపిన నాయకులు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ రేవూరి ప్రకాష్ రెడ్డి, బిజెపి నుండి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు బరిలో ఉండగా, వీరి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి కింది స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వెన్నంటే అండగా ప్రచారంలో సహకరించడంతో ఆయన గెలుపు దాదాపు ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి బరితో నిలిచిన రేవూరి ప్రకాష్ రెడ్డి సైతం నియోజకవర్గం పరిధిలో సుడిగాలి పర్యటనలు చేసినప్పటికీ కాంగ్రెస్ క్యాడర్ అంతంత మాత్రంగానే ఉండడంతో ప్రచారంలో కాస్త వెనుకంజలోనే ఉండిపోయారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకుపైనే గెలుస్తామనే ధీమాతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ తనదైన శైలిలో ప్రచారంలో పాల్గొంటూ ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అయితే ఆయా పార్టీల అభ్యర్థులు మాత్రం ఓటర్లు తమవైపు ఉన్నారని, ఈసారి గెలుపు తమదేనంటే ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారం ముగుస్తుండడంతో నేతలంతా ఓట్ల సర్వేపై పడ్డారు. తమ పార్టీకి అనుకూలమైన గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలపై లెక్కలు వేసుకుంటూ మెజార్టీపై ఆశలు పెట్టుకుంటున్నారు. ఏది ఏమైనా పరకాల అసెంబ్లీ ఎన్నికల్లో బరితో నిలిచిన ప్రధాన పార్టీ అభ్యర్థులను ఓటర్లు ఎవరివైపు నిలుస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షం

**-కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం**

**-బిజెపి,కాంగ్రెస్‌లకు ఓట్లడిగే హక్కు లేదు**

**-చల్లా గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు**

**-పరకాలలో బిఆర్ఎస్ హాట్రిక్స్ పక్కా**

**-ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి**



పరకాల, నవంబర్ 27, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పరకాల పట్టణంలోని 4, 19, 22 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణ మహిళలు జ్యోతికి మంగళ హారతులతో డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ ముఖాలు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తాయని, ఆయా పార్టీల నేతలకు ప్రజలను ఓట్లడిగే హక్కు లేదని అన్నారు. నియోజకవర్గ పరిధిలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలుపుతూ జరగబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో పూర్తి అవగాహన ఉన్న ధర్మారెడ్డిని మళ్లీ గెలిపిస్తేనే మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతుల బతుకులు ఆగమవుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులు 24 గంటల కరెంట్‌తో మంచిగా పంటలు పండించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని ఎత్తేస్తమంటున్నారని, మళ్లీ పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకువచ్చి రైతులను, ప్రజలను ఆఫీసుల చుట్టే తిప్పుతరాని మండిపడ్డారు. మంచి చేస్తేన్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక




రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని బాలునాయక్‌తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు నెంబర్ భూక్య నారంగి సందీప్, కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, సర్పంచ్ బానోతు జగన్, ఎంపిటిసి భూక్య గోవింద్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వెంకన్న, ఉప సర్పంచ్ రూప్‌సింగ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు



ప్రభాతవార్త- బాలసముద్రం:

హనుమకొండ ఎక్సైజ్‌కాలనీలోని శ్రీలక్ష్మిగణపతి దేవాలయంలో కార్తీక పౌర్ణమి కావడంతో వేకుకజామున భక్తులు ఆలయానికి చేరుకొని శివనామస్మరణలతో శివుడికి పూజలు ప్రార్థనలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ విధులు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాద వితరణ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జెఎన్ఎస్ స్టేడియంలో ఖోఖో వరంగల్ జిల్లా జట్ల ఎంపిక



ప్రభాతవార్త- సుబేదారి:

హనుకొండ జెఎన్ఎస్ గ్రౌండ్‌లో సోమవారం వరంగల్ జిల్లా జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన బాలబాలికలను వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఖోఖో ప్రెసిడెంట్ మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, జాతీయ జట్టులో స్థానం సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అసోసియేషన్ సెక్రటరి శ్యాంప్రసాద్, అసోసియేషన్ బాధ్యతలు పీటీలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు చేయాలి

ప్రభాతవార్త- సుబేదారి:

పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి సిక్తపట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ఏనుమాముల మార్కెట్ వద్ద కౌంటింగ్ కేంద్రం, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్ మీడియా సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట భద్రత కల్పించాలని అన్నారు. సజావుగా ఎన్నికలు సఈవీఎంత్రాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి రిసెప్షన్ కేంద్రానికి తరలించే సమయంలో అవసరమైన మేర ఎస్కార్ట్ కల్పించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, ఆర్డీవోలు రమేష్, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# దళిత గిరిజనుల వ్యతిరేకి రేవంత్ రెడ్డి

నల్లబెల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

దళిత గిరిజనులను చులకనగా చూస్తు తరచూ అవమాన పరుస్తున్న పీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి దళిత వ్యతిరేకుడని గిరిజనులకు రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం లోని బస్టాండ్ కూడలిలో లంబాడ హక్కుల పోరాట సమితి గిరిజన నాయకులు సోమ వారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం వరంగల్ జిల్లా పాలకుర్తిలో దళి తులను బూటు కాలుతో తన్ని అవమానించిన రేవంత్ నిన్న సంగారెడ్డి నారాయణఖేడ్ బహిరంగ సభలో లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజు చిత్రపటాన్ని తోసి వేయడం బాధాకరమన్నారు. దీనిని బట్టి రేవంత్ రెడ్డి దొరల పోకడలో పోతున్నాడు అనడానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించడంతోపాటు ఆయనను ఎన్నికల్లో పోటీ చేయడానికి రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. దళిత, లంబాడా గిరిజనులను అవమానపరిచిన రేవంత్ రెడ్డిగా పీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ నిరసన రాజకీయం కోసం కాదని పార్టీలకు అతీతంగా తమ జాతి గౌరవం కోసం చేస్తున్నామని తమ జాతి గౌరవాన్ని



ఎవరు అవమానపరిచిన క్షమించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడాకుల పోరాట సమితి గిరిజన నాయకులు సమ్మయ్య నాయక్, గుగులోతు రాము నాయక్, రాజు నాయక్, రవీందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సాధారణ గోలియా గద్దర్ నవీన్, సుమన్ పాల్గొన్నారు.

## 12వ రోజు కొనసాగిన మహా అన్నదానంలో కిరణా వ్యాపార వర్తక సంఘం



నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా నిర్వహణలో 23వ మండల పూజ మహా అన్నదాన కార్యక్రమంలో సోమవారం 12వ రోజు కొనసాగుతుండగా దాతలుగా నర్సంపేట కిరాణా వ్యాపార వర్తక సంఘం వారు అధ్యక్షులు దాసరి నరసింహారెడ్డి, ప్రదాన కార్యదర్శి పుట్ట రామస్వామి, కోశాధికారి సోల్తీ చిన్న సాంబయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బండి వేణు, పుల్లూరు వేణు, గాదని భిక్షపతి కార్యవర్గం సభ్యులు నిర్వహించిన అన్నదానంలో చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో నర్సంపేట పలు గ్రామాల నుండి భక్తులు దంపతులతో వందకు పైగా పాల్గొనగా వేద పండితులు గూడా రామకృష్ణ బృందం చే వ్రతంలో కాలుశం, నూతన వస్త్రాలు, కుంకుమ పసుపు, పూలు అరటిపండ్లు, భక్తుల స్వీకరించి మంగళహారతులతో స్వాముహిక వ్రతం విజయవంతంగా చేయగా స్వామివారి అభిషేకంలో పూజలో పాల్గొని నైవేద్యం స్వామివారికి సమర్పించి అనంతరం మాలధార స్వాములకు భక్తులకి 1500 మందికి పైగా 5 స్టాల్స్ నిర్వహించగా మహిళలకు పురుషులకు వేరువేరుగా మహా అన్నదానం చేసిన నర్సంపేట కిరాణా వ్యాపార వర్తక సంఘాన్ని ఆలయ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరారం ఈశ్వరయ్య గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు, పాలకుర్తి శ్రీనివాస్, దుబ్బ రమేష్, ఆకుల ప్రభాకర్, భూపతి రాజశేఖర్, అర్చకులు దేవిశ్ మిశ్రా, త్రివారి, సాహు, గురుస్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది వంటశాల బృందం దేశి రాము పటేల్, పూల శ్రీధర్, రాజు యాదవ్, దాతల బంధుమిత్రులు పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం పట్టివేత

చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

కొంతమంది వ్యక్తులు బెల్లాన్ని అక్రమంగా తరళిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తోట మహేందర్ తెలిపారు. ఎన్నికల్లో భాగంగా అమీన్‌పేట గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఇందులో నెక్కొండ వైపు వెళుతున్న టిఎస్12ఇటి6165 నెంబర్ గల తవేరా వాహనం అనుమానస్పదంగా కనిపించిందన్నారు. వాహనాన్ని ఆపి తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అందులో 20 సంచుల్లో బెల్లం, మరో రెండు సంచుల్లో పటిక లభించిందన్నారు. మొత్తం వీటి వెలువ 38400 ఉంటుందన్నారు. బెల్లాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యుడైన గూడూరు మండలం చిర్రకుంట తండాకు చెందిన డ్రైవర్ బానోతు సురేష్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు



చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలు మండలంలో సోమవారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరిం చుకొని చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాల యానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దూపదీప నైవేద్యాలు, పూజాసామాగ్రితో ఆలయానికి చేరుకొని దీపారాధన నిర్వహించారు. ఎంతో పవిత్రకు మారుపేరుగా నిలిచే కార్తీక పౌర్ణమిన మహిళలు, ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయంలో బిక్షపతి శాస్త్రీ, సాయిశాస్త్రీ, గణేష్‌శాస్త్రీల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతికి ముస్లింల మద్ధతు

### ముస్లిం మైనార్టీల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం

### ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త :

ముస్లిం మైనార్టీల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యమని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో ముస్లిం మైనార్టీలు బిఆర్ఎస్‌కు మద్ధతు తెలుపుతూ సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కి తమ పూర్తి మద్ధతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరుల కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందిస్తూ అమలు చేస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. ముస్లిం ల పిల్లలు పెళ్ళిళ్లకు షాదీ ముబారక్ కింది రూ. 1 లక్ష అందజేస్తున్నారని ఆయన తెలిపారు. కేసిఆర్ పాలనలో ముస్లింలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు మైనార్టీ రుణాలను అందించి ఆదుకుంటుందని శ్రీనివాస్



రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మందల శ్రీధర్ రెడ్డి, ముదిరాజు మహాసభ జిల్లా నాయకులు ఏర్ల వెంకన్న, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి



చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

వయోజనులైన ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును కేవలం ఓటుగానే కాకుండానే బాధ్యతగా తీసుకోవాలని ఏపిఎం ముక్కెర ఈశ్వర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు, ఎన్నికల నియమావళి మేరకు నోడల్ ఆఫీసర్ గొట్టె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు దివ్యాంగులు, వృద్దులు, ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వం మంజూరి చేసిన 25 వీల్ చైర్లను ఆయా గ్రామాల్లో అంగన్వాడీలకు, వీవోఏలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. వయస్సుతో బేదం లేకుండా అర్హులైన వారంతా స్వేచ్చాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా తగిన సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఇందుకు గ్రామాల్లోని బీఎల్‌వోలు, వీవోఏలు అంగన్‌వాడీ సిబ్బంది అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా వజదులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు వీవోఏలు విజయ, మంజుల, సుధ, రమేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భంద ఓటు చట్టం అమలుచేయాలి



ఖానాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

నిర్భంద ఓటు చట్టం అమలు చేయాలని అప్పుడు మంచి ప్రభుత్వం వచ్చి దేశాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర క్యాట్‌కోరీ కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండలంలో మహాత్మ జ్యోతిరావుపూలే గురుకులంలో, ఖానాపూర్ బస్టాండ్ వద్ద జరిగిన ఆటో డ్రైవర్లతో చైతన్య కార్యక్రమంలో రాష్ట్ర కన్స్యూమర్ ఫోరం క్యాట్ కో, తెలంగాణ స్వచ్చంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వసంత, స్టేట్ ఫుడ్ అడ్వైజరీ మెంబర్ బెజ్జంకి ప్రభాకర్, ఫోరం కార్యదర్శి ఈగ సత్యనారాయణలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఓటు హక్కు గురించి ఎవ్వరు ప్రచారం చేయకుండానే మేధావులుంతా బాధ్యతగా అందరు ఓటేప్లిసి మంచి అభ్యర్థిని గెలిపించడం వల్లనే మంచి ప్రభుత్వం ఇచ్చి దేశాలు అభివృద్ధి చెందుతాయని, అందుకు ఓటు వేయని 30 నుండి 50 శాతం గెలుపు ఓటములకు నిర్ణయించే ప్రభావం చూపే మేధావి ఓటర్లు వేసేలా ప్రభుత్వమే నిర్భంద ఓటు చట్టం అమలు చేయాలని, ఈ చట్టం ప్రభుత్వాలు తేనంత వరకు ఈ వ్యవస్థ మారదని అన్నారు. అంటే ఎన్నికల్లో గెలవాలంటే ఇప్పుడున్న వ్యవస్థలో కేవలం 30 శాతం చదువురాని, మధ్యం డబ్బులకు అమ్ముడుపోయే ఓటర్లను ఎంచుకొని వారితోనే ఓట్లు వేయించుకొని హాయిగా గెలవచ్చున్నారు. మిగతా 70 శాతం ఓటర్లను మందలించకుండానే గెలువవచ్చాన్నారు. తర్వాత 100 శాతం ప్రజలపై పెత్తనం చెలాయించవచ్చున్నారు. అందుకే ఈ వ్యవస్థ మార్పుకు నిర్భంద ఓటు వేసే హక్కు చట్టం అమలు చేయాల్సిందేనని అన్నారు. అందుకు వంద శాతం ఓటర్లు ఓటు వేయాలన్నారు.

# పుట్ట మధు గెలుపు కోసం ప్రత్యేక పూజలు



మల్హర్‌రావు, నవంబర్ 27, ప్రభాతవార్త
మండలకేంద్రమైన తాడిచర్లలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపు ఆకాంక్షిస్తూ కార్తీక పౌర్ణమి పర్వదినాన ఏఎంమ్మార్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన దేవాలయాలలో మండల మహిళా నాయకురాలు సుంకరి రాణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవారిని, పరమేశ్వరున్ని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శీలం శైలజ,

# పుట్ట మధు గెలుపుతోనే పేదలకు న్యాయం



మల్హర్‌రావు, నవంబర్ 27, ప్రభాతవార్త
మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపుతోనే పేదలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు ఓటర్లకు వివరించారు. మండల కేంద్రమైన తాడిచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేండ్లు రాష్ట్రంలో పరిపాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి భరోసా ఇచ్చిందని, సిఎం కేసిఆర్ అంటేనే ప్రజలకు ధైర్యమని, పుట్ట మధును గెలిపిస్తేనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేసేలా ఉన్నాయని, ముఖ్యంగా గృహిణీలకు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసిఆర్ అధికారంలోకి రాగానే ప్రతి గృహిణీకి ఇంటి అవసరాలకు మూడు వేలు, రూ.400లకే గ్యాస్ సిలీండర్‌తో పాటు కేసిఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లుగా వివరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి, కాళేశ్వరం బండి రాజయ్య, మంథని మార్కెట్ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వర రావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు సిద్ధుల ఒదేలు, చల్లా కుమారస్వామి, మంథని సమ్మయ్య పాల్గొన్నారు.

# వేల వెలుగుల కాంతుల్లో గణపేశ్వరాలయం

**-కోటగుళ్లకు కార్తీక శోభ**
**-స్వామివారికి ప్రత్యేక పూజలు**
**-దీపాదానాలు చేసిన మహిళలు**
**-భక్తులతో కిక్కిరిసిన ఆలయం**
**-దీపోత్సవంలో పాల్గొన్న అధికారులు**

భూపాలపల్లి (గణపురం), నవంబర్ 27, ప్రభాతవార్త
కోటగుళ్లకు కార్తీక శోభ సంతరించుకుంది. వేల వెలుగుల కాంతుల్లో జిగేల్ మనిపించేలా మట్టి దీపాలతో ఆలయాన్ని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అలంకరించారు. కార్తీకమాసం, కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రారంభించగా అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, పట్టు వస్త్రాలతో ప్రత్యేక అంకరణ నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో కరీంనగర్ డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి-రాజేశ్వర ప్రసాద్, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరి నవీన్ కుమార్ సుమతి, గణపురం ఎస్ఐ మచ్చ సాంభమూర్తి సుచరిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితాదేవి మహిళలకు వాయినాలు సమర్పించారు.



సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు దీపదానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడీ, రావి, ఉసిరి, మారేడు, నాగదేవుని, పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. అనంతరం అర్చకులు మునునూరు నరేష్, గంగాధర్‌లు భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనలను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

# జగిత్యాల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాం

మాటలు కాదు చేతల్లో చూపెట్టాలి
మెడికల్ కాలేజీ,జగిత్యాలను జిల్లాగా ఏర్పాటు చేశాం
ప్రతి గ్రామంలో పట్టణాల్లో రోడ్లు వేశాం
మరోసారి గెలిపించండి-ఇంకా అభివృద్ధి చేస్తా
జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశామని మరోసారి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణం మోతె రోడ్డులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌కుమార్ సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పసుపు బోర్డు తెస్తానని ఎంపి ఎలక్షన్‌లలో అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చి మాట తప్పినట్లే నేడు జీవన్‌రెడ్డి బాండ్ పేపర్ విధానం కూడా ఉంటుందన్నారు.ఆరు గ్యారంటీలు అమలుచేస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీలన్ని ఉత్తవేనని దేవుని ముందు ఒప్పుకున్నట్లేనన్నారు.అసలు జీవన్‌రెడ్డి మాటలు ఎవరూ నమ్మడి లేదనే ఈ బాండ్ పేపర్ నాటకాన్ని మొదలు పెట్టాడన్నారు.జీవన్‌రెడ్డి రాసిచ్చిన బాండ్ పేపర్ విలువ ఎంతంటే ఆయన అల్లుడు ధర్మపురి అరవింద్ పసుపు బోర్డుపై రాసిచ్చిన బాండ్ పేపర్‌తో సమానమన్నారు.బాండ్ పేపర్‌లతో అంకుల్ (జీవన్‌రెడ్డి),అల్లుడు (అరవింద్) నాటకాలు ఆడుతున్నారన్నారు.40 ఏండ్ల రాజకీయ జీవితంలో జీవన్‌రెడ్డి జగిత్యాలకు చేసిందేమి లేకపోగా,ప్రతి పనికి అడ్డుపడుతూ అభివృద్ధి నిరోధకుడుగా మారాడన్నారు.అభివృద్ధికి అడ్డుపడటమే కాకుండా జీవన్‌రెడ్డి వచ్చి అబద్దాలు మాట్లాడుతూ ఎలాగైనా గెలువాలని రోజురోజుకు దిగజారుతున్నారన్నారు.జీవన్‌రెడ్డి తన చవకబారు మాటలు,చేష్టల వల్ల తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారన్నారు.జగిత్యాలకు అన్ని నేనే తెచ్చాను రాజీవ్ రహదారి నేనే వేయించానని జీవన్‌రెడ్డి చెబుతున్నాడని,నాలుగు లైన్ల రాజీవ్ రహదారి జగిత్యాలకు కాకుండా రామగుండం ఎందుకు పోయిందో జీవన్‌రెడ్డి చెప్పాలన్నారు.జగిత్యాలలో మెడికల్ కళాశాల స్థలం,యావర్‌రోడ్డు వెడల్పు,పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి వైపు రోడ్డు వెడల్పు,అంతర్గత రోడ్లు,డ్రైనేజిల వంటి ప్రతి పనికి అడ్డుపడ్డాడని,అయినప్పటికీ వాటిని పూర్తి చేశామన్నారు.మున్సిపల్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై శివారు గ్రామాల ప్రజల మెదల్లో విషం నింపి వారిని రెచ్చగొట్టాడని డ్రాఫ్ట్ ప్లాన్‌ను రద్దు చేశామని ప్రకటించామని,మాస్టర్ ప్లాన్‌ను జగిత్యాల మున్సిపల్ పరిధికే వర్తింపజేస్తామని క్లియర్‌గా చెప్పామని,కనీసం జగిత్యాల రెవెన్యూ పరిధి కూడా రద్దు కాపీలో పేర్కొనలేదని,అయినప్పటికీ జీవన్‌రెడ్డి అదే దుష్ప్రచారాన్ని చేస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నాడన్నారు.దశాబ్దాలుగా జగిత్యాలలో జరుగని పనులు చేశాననే సంతృప్తి నాకు ఉందని,అసలు జీవన్‌రెడ్డి జగిత్యాలకు ఏం చేశాడో చెప్పాలని,కాంగ్రెస్ పాలనలో ఉన్న 2004 నుండి 2014 వరకు ఎన్ని ఉద్యోగాలిచ్చిండ్రో చెప్పాలన్నారు.




## బాలాజీ టెక్నోస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్



నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త
ఆటలే ఆరోగ్య రహస్యం,ఆనందానికి మార్గం,ప్రతిరోజు ఒక గంట ఆటలు ఆడేవారికి ఎలాంటి జబ్బులు దరిచేరవని ఏసిపి పి.తిర్మల్ అన్నారు.లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమ ప్రారంభ సభలో వారు పాల్గొని మాట్లాడారు.ఆటలు బాలబాలిక మధ్య సుహృద్భావన కలిగించి మంచి స్నేహ వాతావరణాన్ని కలిగిస్తుందని,ఆటల్లో గెలుపొందడమే ముఖ్యం కాదని ప్రతి ఒక్కరూ పాల్గొని మీమీ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు.స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా ఏసిపి విద్యార్థుల గౌరవవందనం స్వీకరించారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో నర్సంపేట సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ రోజూ ఒక గంటపాటు యోగా చేస్తే మానసిక ప్రశాంతత చేకూరుతుందని,చేయి చేయి కలిపి ఆడండి దేశ ప్రగతికి పాటుపడండి అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటైనా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఛైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి కాగడా వెలిగించి మొదటగా క్రికెట్ ఆటను ప్రారంభించారు.రెండు రోజుల పాటు ఆటలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పలువురు పేరెంట్స్ పాల్గొన్నారు.

## చాపలబండ గ్రామంలో ఇంటింటా ప్రచారం



దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త
మండలంలోని చాపలబండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏడెల్లి రజిత ఉమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. రైతుల కోసం రైతుబంధు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఆసరా పెన్షన్ ప్రవేశపెట్టి ఆసరగా నిలిచారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పిండి కుమారస్వామి, రాజ్యతండాసర్పంచ్ బానోతు రవీందర్‌నాయక్, క్లస్టర్ ఇంచార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల స్వామి, నాయకులు గుడిపెల్లి మల్లారెడ్డి, ఏడెల్లి కిషన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, పరుపాటి రఘుపతిరెడ్డి, లింగయ్య, దేవేందర్, వేణు, రాజు, రాజేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసినిలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచారన స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియో సమా వేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని కలెక్టర్ సంబంధిత అధి కారుల కు సూచించారు. ప్రతీ అసెంబ్లీ నియోజక



వర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో జిల్లాలోని నియోజకవర్గాలలో ఈనెల 28న సాయంత్రం 5గంటలకు ప్రచారం ముగు స్తుందని, అనంతరం 48గంటలపాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటిం చాల్సి న నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతి నిధులకు, అభ్యర్థులకు సమాచారం అందిం చాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచా రానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వ హణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రా లను కట్టుదిట్టంగా ఏర్పాటు




చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవీఎం యంత్రాల తరలింపుకోసం అవసరమైన వాహ నాలను సిద్ధం చేయాలని అన్నారు. సమా వేశంలో అదనపు కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్, ఉప ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్‌కుమార్, అనిల్ కుమార్, ఎన్ఐసి జెడి రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాను, అవకాశమివ్వండి

**మొదటి పేజీ తరువాయి :**

పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయా కర్‌రావు అన్నారు. సోమవారం తొర్రూరు మండలంలోని సోమారం, జమస్థాన్‌పురం, మేడిపల్లి గ్రామాల్లో అశేష ప్రజానీకం మధ్య అంగరంగ వైభవంగా కొనసా గుతుంది. ప్రజలతో మమేకమై డప్పు వాయి ద్యాలు, మహిళల కోలాటాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం లభించింది. వాడ వాడలా తిరుగుతూ కనిపించిన వృద్ధులను పిల్లలను, మహి ళలను పలకరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరుసార్లు ఏ అవినీతి మచ్చ లేకుండా గెలిచిన నాయకున్ని నేను, మీరు ఇచ్చిన ఆశీర్వా దంతో మంత్రి పదవిని కూడా నిర్వ హించాను. మీ నియోజకవర్గ అభ్యర్థికి మంత్రి



పదవి అంటే అది మీకు ఇచ్చిన గౌరవమే. అలాంటిది మళ్లీ నన్ను గెలిపించి, భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత ఐదేళ్లలో త్రాగు, సాగునీరు మన చారిత్రాత్మక దేవాల యాలు అభివృద్ధి, దళిత బంధు, రైతు బంధు, ఆసరా పింఛన్లు, గ్రామగ్రాఆన సీసీ రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ లాంటి అభివృద్ధి పనులు ఎన్నో చేశారని, అదే 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ గవర్నమెంట్‌లో అయితే కరెంటు సరిగా ఉండేది కాదు, నాణ్యమైన రోడ్లు లేవు, కనీసం త్రాగడానికి మంచినీటి కుళాయి కనెక్షన్ కూడా ఇవ్వలేక పోయారని అన్నారు. బిఆర్ఎస్ వచ్చిన 9 ఏళ్లలోనే 24గంటలు కరెంటు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, పంట పొలాలకు సరిపడా నీళ్లు అందించే అనేక చెక్‌డ్యామ్‌లు, భారీ నీటి ప్రాజెక్టులు ఇలా చెప్పు కుంటూ పోతే అన్ని రంగాల్లో చాలా అభివృద్ధి చేశామని ఆయన



అన్నారు. 40 ఏళ్ల నా రాజకీయ జీవితాన్ని ప్రజ లకే అంకితం చేశాను. నా కుటుంబ సభ్యుల కంటే మీ మధ్యనే ఎక్కవ కాలం గడిపానని, తన మనమల్లు, మనువరాల్లు ఇప్పటికీ వాళ్లతో సరదాగా గడిపే సమయమే ఇవ్వట్లేదని అంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండల గ్రామాల్లోని ప్రజలు తనను మంత్రి ఎమ్మెల్యేగా కంటే దయన్నగానే తనను ఆప్యాయపంగా పిలుచుకుంటారని అలాంచి చదువు మరెవరికి దక్కదని ఆయన అన్నారు. కాగా ఇప్పుడు తనపై పోటీ చేసే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని వలస పక్షుల లాంటివారని, నియోజకవర్గ ప్రజలకు ఎవరికి తెలయదని ఆమె గురించి వాళ్ల నాన్న, వాళ్ల అత్తమామలు ఎలాంటి వారో మనకు ఎవరికి తెలియదని మధ్యలో బ్రోకర్ లాంటి వారిని పెట్టి అబద్దపు మాటలు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు.. మీరు స్వయంగా 40 ఏళ్ల నుంచి నన్ను చేస్తు న్నారని ఓటు మన భవిష్యత్తు నిర్ణయి స్తుంద న్నారు. కాబట్టి ఓటు ఎవరికి వేయాలని తెల్చు కోవాల్సి న సమయం వచ్చిందని ఓటును సరైన దిశగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

**-మంత్రి ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ....**

చిన్న పిల్లల నుండి పండు ముసలి వరకు పాలకుర్తి నియోజకవర్గంలో దన్న అంటే ఎవరో తెలుసు. కాంగ్రెస్ అభ్యర్థిని గురించి అయితే డబ్బులు తీసుకొనే నాయకులకు మాత్రమే తెలుసన్నారు. కాంగ్రెస్ వాళ్లు దయన్నని విమర్శించడానికి ఏమి లేదు.. అందుకే డబ్బులకు అమ్ముడుపోయే నాయకులని కొని దయాకర్‌రావు మీద అసత్య ప్రచారాలు చేపిస్తున్నారని అయినా వాళ్లు ఎన్ని డబ్బులు జల్లినా దయన్న మీద ఉన్న నమ్మకాన్ని మాత్రం కొనలేదన్నారు. రాజకీయ పరిజ్ఞానం లేని ఆ 25 ఏళ్ల అమ్మాయికి, వాళ్ల పార్టీలో వాళ్లతో కొట్లాడి మన గ్రామాలకు తట్టెడు మట్టేనా పోయించగలదా? అదే మీ దయన్న అయితే సీఎంతో కొట్లాడి ఏ సంక్షేమ అభివృద్ధి పథకాలైనా అందరికన్నా ఎక్కువగా మనకే తీసుకొస్తాడన్నారు. ఎలాంటి అవినీతి మచ్చలేని మంత్రిగా ఎమ్మెల్యేగా దయన్న, ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్మన్‌గా నేను గత కొన్ని సంవత్సరాల నుండి మీకు సేవ చేస్తునే ఉన్నాం. అలాంటి దయన్నను మరోసారి గెలిపించుకోవాలని, మన నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని కోరారు.

**- రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో...**

తొర్రూరు పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్స్‌లో జరిగిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పాల్గొని మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఏ ఒక్కరికి కూడా అన్యాయం, మోసం చేయ లేదనీ, తన దగ్గరకు వచ్చే పోలీస్ కేసులయినా, లాండ్ లిటిగేషన్ కేసులయినా ఆయా డిపార్ట్మెంట్ వాళ్లకు న్యాయం ఉంటేనే సపోర్ట్ చేయమని అడుగుతానని, వాల్లు కాంగ్రెస్ పార్టీ వాళ్లు అయినా, మన పార్టీ వాళ్లయినా, అన్యా యాన్ని తాను ఎప్పుడు కూడా సమ ర్థించలేదని అన్నారు. ఆ దిశగానే తీసుకొచ్చిన పథకాలే రైతు బంధు, రైతుబీమా, 24గంటల ఉచిత కరెంట్ ధాన్యానికి రెండు వేల మద్దతు ధర రైతు రాజు, ఇదే మన తెలంగాణ ప్రభుత్వ నినాదం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్. డాఎన్. సుధాకర్‌రావు, డా. రాజేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి శోభ

**-పోటెత్తిన భక్తులు**

*నల్లబెల్లి, నవంబర్ 27, (ప్రభాతవార్త)*



కార్తీకమాసం పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకొని సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో వేకువ జాము నుండి భక్తులు తండోపతండాలుగా పోటెత్తారు. వేకువ జామున్నే శివలింగానికి సకల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారి శ్రీనివాస శర్మ స్వామివారిని ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్దారు. భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో పాటు దేవాలయంలోని కొలువైయున్న గణపతి కుమారస్వామి ఆంజనేయస్వామి శిరిడి సాయినాథ్ జంట నాగేంద్ర స్వాములు, తులసి కోటతోపాటు అనేక దేవతలను దర్శించుకుని దేవాలయ ప్రాంగణంలో ఉన్నటువంటి ఉసిరి చెట్టు ముందు ప్రమివలతో దీపాలను వెలిగించారు. ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు భక్తుల రాకతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. అనంతరం అర్చకులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలు ఇతర మండలాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ థెరిస్సా హైస్కూల్లో మాక్ ఎలక్షన్

*నెక్కొండ, నవంబర్ 27, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో మాక్ ఎలక్షన్స్ మోడల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఎలక్షన్స్‌లో భాగంగా ఎదురబోయిన స్రవంతి, మాలోతు ప్రభాసా స్కూల్‌వ్యాన్ గుర్తు, మాలోతు ప్రదీప్ స్కూల్‌బ్యాగు గుర్తు, నాలగిరి విద్యాదీప్ స్కూల్‌బెంచ్ గుర్తు, అండ్ నోటా ఈ విధంగా బ్యాలెట్ పేపర్లో నిలబడినటువంటి విద్యార్థులు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు దాదాపు 280మంది ఎన్నికల ప్రక్రిలో పాల్గొనగా ఎదురబోయిన స్రవంతి పుస్తకం గుర్తు 50 ఓట్లు, మాలోతు ప్రభాస్ స్కూల్ బస్సు గుర్తుకు 60 ఓట్లు, మాలోతు ప్రదీప్ స్కూల్‌బాగ్ గుర్తుకు 90 కోట్లు నాలగిరి విద్యాదీప్ స్కూల్‌బేంచ్ గుర్తుకు 70 ఓట్లు, నోటాకు ఆరు ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కు విధానంపై అవగాహన పూర్తిస్థాయిలో చేయడం జరిగిందని, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చల్లా యాకుబ్‌రెడ్డి, చల్లా మమతరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు మాలోతు దేవేందర్, ఎం. రమేష్, ఎం. శ్రీనివాస్, కేసుధాకర్, అనిత, శ్రావణి, రమ్య, ప్రశాంతి, లావణ్య, శ్రావణి, మౌనిక, రచన, అదే విధంగా పాఠశాల పిఈటి రగులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది.

## శివాలయంలో భక్తుల సందడి

*గూడూరు, నవంబర్ 27, (ప్రభాతవార్త)*

కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమవారం స్థానిక సనాతన శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆరోజు తెల్లవారుజాము నుండే ఆలయానికి చేరుకున్న భక్తులు శివపార్వతులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. అంతకు ముందు పట్టణ శివారులోని పాకాల వాగులో పుణ్యనదీ స్నానాలు ఆచరించిన భక్తులు దీపాలు వెలిగించి వాగులో వదిలారు. ఆలయ అర్చకులు పూజలు జరిపి గంగా హారతి సమర్పించారు. ఆలయంలో ఆదిదంపతులను దర్శించుకునేందుకు తరలి వచ్చిన భక్తులు సందడి చేసారు. దర్శనం కోసం ఆలయం ముందు బారులు తీరారు. గర్భగుడిలోని శివలింగానికి అర్చకులు అభిషేకాలు నిర్వహించి పంచనాద హారతులు సమర్పించారు. స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కూడా కార్తికపౌర్ణమి సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

# పోలింగ్ శాతం పెంచే దిశలో అధికారుల చర్యలు

### బ్యాలెట్ టు వీవీప్యాట్

(పరకాల-ప్రభాతవార్త)

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును మెజార్టీ ప్రజలు వినియోగించుకోవాలని ఇటు అధికారులు అటు నాయకులు అవగాహన కల్పిస్తున్నారు. ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసిన చేతులే నేడు ఈవీఎం ద్వారా ఓటు వేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఎవరికి ఓటు వేశామో వీవీప్యాట్‌లో కనపడుతుండడంతో, ట్యాంపరింగ్‌కు అవకాశమే లేదంటూన్నారు. ఈవీఎంలలో పార్టీల గుర్తుల సైజు పెద్దగా చేయడంతో పాటు అభ్యర్థి ఫోటో, వీవీప్యాట్ ఓట్లను సైతం లెక్కిస్తే మరింత జవాబు దారితనం పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పోలింగ్ శాతం పెంచేందుకు కసరత్తు.....**

శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా అధికారులతో పాలు, ఆయా పార్టీల నాయకులు సైతం కృషి చేస్తున్నారు. ఒక్కో




వీధిలోని ఓటర్ల జాబితా, అదే వీధికి చెందిన పార్టీల నాయకులకు అందజేసి. పోలింగ్ శాతం పెంచే బాధ్యత అప్పగిస్తున్నారు. దీంతో ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఓటు దేసేందుకు రప్పించేందుకు మంతనాలు ప్రారంభించారు.

**సరిహద్దులో చెక్ పోస్టు.......**

పరకాల నియోజకవర్గం సరిహద్దు ప్రాంతం నడికూడ, మాం దారిపేట వద్ద సర్విలాన్స్ స్టాటస్టిక్ టీం ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు వాహన తనిఖీలు నిర్వహిస్తూ, మద్యం రవాణాకు చెక్ పెడుతున్నారు.

**నిరంతరం నిఘా...మొబైల్ టీం....**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ టీం నిరంతరం సంచరిస్తూ, ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తున్న వారిపై చర్యలకు సిఫార్సు చేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పధకాలు, అభివృద్ధి కార్యక్ర మాలకు సంబంధించిన శిలా ఫలకాల నుంచి మొదలు, ఆయా పార్టీల నాయకులు విగ్రహాల వరకు ప్రజ లను ప్రభావితం చేయకుండా చర్యలు చేపడుతున్నారు.

**దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం....**

ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ర్యాంప్ ఏర్పాటు దగ్గర నుంచి విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించారు. దివ్యాంగులు అందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. దివ్యాంగులను ఇంటి నుంచి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు.




## దివ్యాంగుల కోసం ఏర్పాట్లు పూర్తి

**-నియోజకవర్గంలో 5253 మంది దివ్యాంగులు**

**-పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు,వీల్ చైర్లు**

**-రవాణా సౌకర్యం**

(పరకాల-ప్రభాతవార్త)



ఎన్నికల్లో దివ్యాంగులు ఓటు వేసేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. దివ్యాంగులు ఓటు హక్కు సద్వినియోగం చేసుకొ నేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పరకాల నియోజక వర్గంలోని పరకాల, నడికూడ, గీసు కొండ, సంగెం, ఆత్మకూర్, దామెర, ఖీలా వరంగల్ మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్‌లను ఏర్పాటు చేశారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగుల ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల కమిషన్ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దివ్యాంగులు ఓటు వినియో గించు కోవడంపై అధికారులు మండల స్థాయిలో, తహసిల్దార్ గ్రామస్థాయిలో ప్రజలకు ఈవీఎం, వీవీప్యాట్లపై అవగాహన కల్పించారు.

**నియోజకవర్గంలో మొత్తం 5253 మంది......**

నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 5253 మంది దివ్యాంగులు ఓటరుగా నమోదై ఉన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం క్షేత్రస్థాయి పరిశీలన చేసి 239 పోలింగ్ కేంద్రాలకు వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులను పోలింగ్ కేంద్రం తీసుకువచ్చి ఓటు వినియోగించుకున్న అనంతరం స్వస్థలానికి వెళ్లేందుకు వీలుగా రవాణా సౌకర్యం కల్పించనున్నారు. పోలింగ్ స్టేషన్ వారిగా దివ్యాంగుల కోసం ఆటోలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

**మొదటి పేజీ తరువాయి :**

. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటర్ గుర్తింపుకార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్ట ర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులతో సమావేశమై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వ హణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్



అధికారి సైలెన్స్ పీరియడ్‌లో పాటించా ల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతి నిధులకు, అభ్యర్థులకు సమాచారం అందిం చాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టు దిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌటింగ్ కేంద్రం స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయా లని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఓలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖేడే, కృష్ణవేణి, ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారా యణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే నాణానికి రెండు బొమ్మలాంటి అవినీతి పార్టీలు

**-అస్సాం సీఎం హిమ్మంత బిశ్వా శర్మ**

సంగెం, ప్రభాతవార్త

కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే నాణానికి రెండు బొమ్మలాంటి అవినీతి పార్టీలు అని అస్సం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమ్మంత బిశ్వ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డా॥కాళి ప్రసాద్ రావు తరుపున పరకాల నియోజకవర్గానికి సోమవారం రోజున ప్రచారం చేయడానికి అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమ్మంత బిశ్వ శర్మ పరకాల నియోజకవర్గంలో రోడ్ షో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా సంగెం మండంలో చేపట్టిన రోడ్ షోలో పాల్గొన్నారు. సంగెం మండలానికి అస్సాం ముఖ్యమంత్రి హిమ్మంత బిశ్వ శర్మ రాకతో మండలంలోని ఆయా గ్రామాల మహిళలు భారీ ఎత్తున బోనాలు ఎత్తుకొని నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలుకుతూ ఆయన వెంట మండల కేంద్రంలోని అంబేద్కర్, గాంధీ సెంటర్ వరకు పూల వర్షం కురిపిస్తూ ఆయన వెంట నడిచారు. అనంతరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో సిఎం బిశ్వశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాంగ్రెస్, బిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒకే నాణానికి రెండు బొమ్మలాంటి ఆరితేరిన అవినీతి పార్టీలు అని అభివృద్ధి సంక్షేమ పథకాల పేరుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి తన వంతు కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అధిక నిధులు కేటాయించారని ఈ నిధులను కేసీఆర్ తన నిధులగా మళ్లించుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టే అభివృద్ధి చేస్తుందని బిజెపి పార్టీ ఎలాంటి నిధులు ఇవ్వడం లేదని బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని తెలంగాణాలో టిఆర్ఎస్



(బ్రష్టచారు) రాక్షస సవతి అని కాంగ్రెస్ అంటే కరుప్షన్ అని అంటూ మండిపడ్డారు. బిజేపి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బిసినే చేస్తామని మోడీ నాయకత్వంలో తెలంగాణా అభివృద్ధి కోసం చేస్తున్న యుద్దంలో బిజేపికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. తెలంగాణాలో బిజేపి అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, బిజేపి మెనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి 54సం॥లు అని నాకు కూడా 54సం॥లు అని తనకి పెళ్లై పిల్లలు కూడా ఉన్నారని కాని రాహుల్ గాంధీ జీవితాంతం యువ నేతగానే ఉంటాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో 6గ్యారంటీల పథకాలకు అక్కడ దిక్కెలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారని ఒకసారి కర్ణాటకలో అమలు చేసిన పథకాలను తెలంగాణ ప్రజలు చూసి రావాలని తెలిపారు. అయోధ్యలో రామమందిరం పూర్తి అయిన సందర్భంగా రాబోయే నూతన సంవత్సరంలో జనవరిలో రామమందిరం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరిని ఉచితంగా తీసుకెళ్తామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీ రుణాలు పుట్టిన ప్రతి బిడ్డకు రెండు లక్షల ఫిక్స్ డిపాజిట్‌లు చేస్తామని అన్నారు. సంగెం గీసుగొండ మధ్యలో ఉన్నా టెక్స్‌టెల్ పార్క్‌లో స్థానికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ఉద్యోగం కల్పించలేదని బిజేపి అధికారంలోకి రాగానే టెక్స్‌టైల్ పార్క్‌లో ప్రతి నిరుద్యోగ యువతి, యువకులకు సంపూర్ణంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం బిజేపితో నే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాళి ప్రసాద్ రావు మాట్లాడుతూ నన్ను అధిక మెజార్టీతో గెలిపించి మీ సేవకునిగా మార్చుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే దీరాజ్, గోవా ఎమ్మెల్యే, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా॥ విజయ్ చందర్ రెడ్డి, డా॥సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు కుమార స్వామి యాదవ్, వరంగల్ జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్ రావు, మండల నాయకులు శేషాద్రి, ఎండా రహ్మతుల్లా ,జే .చేరాలు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ వి.సురేష్ బాబు, ఆశాల పల్లి మాజీ ఎంపీటీసీ యాదగిరి రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవోపేతంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

జనగామ టౌన్, నవంబరు 27 ప్రభాతవార్త :

జిల్లాకేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ హనుమత్ రామనాథ సహిత శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పవిత్ర కార్తీకపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పౌర్ణమి కలిసి రావడంతో భక్తులు శ్రీ రామనాథ స్వామికి రుద్రాభిషేకాలు జరిపారు. దేవస్థాన ప్రధానార్చకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ వైదిక నేతృత్వంలో దేవస్థానకమిటీ నిర్వహణలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు దంపతులు ఈ వ్రతాల్లో పాల్గొని ఆరాధనలు జరిపారు. అనంతరం మోహనకృష్ణ మాట్లాడుతూ శివకేశవ ప్రీతికరమైన కార్తీకమాసంలో అత్యంత విశేషమైన, ముక్తిప్రదమైన సామూహిక సత్యనారాయణ వ్రతములను ప్రతీ సంవత్సరం వైభవంగా నిర్వహిస్తున్నామని, భగవత్కృపతో ఈసంవత్సరం మరింత ఘనంగా జరిపినట్లు తెలిపారు. ఇటువంటి వ్రతాల్లో పాల్గొనడం ద్వారా సమస్త పాపాలు, దుఃఖాలు తొలగిపోవడమే కాకుండా అఖండ సిరిసంపదలు, భోగభాగ్యాలు కలుగుతాయని అన్నారు. దేవస్థానంలో సామూహికంగా జరిపే వ్రతాల్లో వేయిరెట్లు అధిక పుణ్యఫలితాలు లభించడమే కాకుండా కుల మత వర్గ జాతి బేధాలు లేకుండా పరస్పర అభిమానాలని పెంపొందించుకోవడానికి దోహదపడుతాయన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి, జక్కా నర్సిరెడ్డి, కందాడి యాదగిరిరెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, సత్యనారాయన, వేణుగోపాల్, హనుమారెడ్డి, నాగరాజు, రవి, ప్రీతం, సంజీవ, ఉపేందర్‌రెడినడ, మల్లారెడ్డితో పాటు అర్చకులు శాయితేజ భార్గవ, పోచన్న భార్గవ, యాదగిరి భార్గవ, కీలుభట్టార్‌రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





జనగామ వార్త

# దేవరుప్పులలో కేంద్ర బలగాల కవాతు



దేవరుప్పుల, నవంబరు 27 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలో స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర సాయుధ బాలగాలు కవాతు నిర్వహించారు. మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణం నుంచి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికలలో నేరాల నివారణకు ప్రతీ ఒక్క ఓటరు తమ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని, అందరూ శాంతియుతంగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా భరోసా ఇచ్చేందుకు కేంద్ర బలగాల కవాతు నిర్వహిస్తున్నట్లుగా స్థానిక ఎస్ఐ కె.శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# మోడల్‌స్కూల్ అధ్యాపకురాలు జ్యోత్స్నకు డాక్టరేట్



జఫర్‌గడ్, నవంబరు 27 ప్రభాతవార్త :

జఫర్‌గడ్ మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో జువాలజీ అధ్యాపకురాలుగా పనిచేస్తున్న జి.జ్యోత్స్నకు డాక్టరేట్ రావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. మోడల్‌స్కూల్స్‌లోని +2 విద్యార్థుల భావోద్వేగ స్థిరత్వం, సామాజిక మేధస్సు, అకాడమిక్ పనితీరుపై అధ్యయనం అనే అంశంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎడ్యుకేషన్ విభాగం నుంచి డాక్టర్ జె.షకీల పర్యవేక్షణలో జ్యోత్స్న చేసిన పరిశోధనకు సోమవారం జరిగిన ఫైనల్ వైవా అనంతరం విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసిందన్నారు. ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ అవార్డుకోసం తాను ఎంతగానో శ్రమించి మోడల్‌స్కూల్‌లోని పిల్లల మానసిక స్థితిగతులపై క్షేత్రస్థాయిలో పరిశోధించానని తెలియచేశారు. పేద, మధ్యతరగతి కుటుంబంలోని పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువులు పూర్తిచేసుకుని మంచి ఉన్నతస్థాయిలో నిలుస్తున్నారని, అలాంటి విద్యార్థులకు గురించి చేసిన ఈ పరిశోధన భవిష్యత్ తరాల పిల్లలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలియచేశారు. ఇలాంటి అధ్యాపకురాలు తమ పాఠశాలలో పనిచేయడం గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు ఆమెను అభినందించారు.

# పెంబర్తిలోని కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీచేసిన ఎన్నికల వ్యయపరిశీలకులు

జనగామ టౌన్, నవంబరు 27 ప్రభాతవార్త :

సోమవారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవిష్‌గుప్తా, రమణ సరస్వతి, పోలీస్ అబ్జర్వర్ సుజిత్‌కుమార్, డీసీపీ సీతారాం, ఉప ఎన్నికల అధికారిని సుహాసిని, ఏసీపీలు సంబంధిత ఎన్నికల అధికారులతో కలిసి పెంబర్తిలోని ఎంజేపీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా కంపార్ట్మెంట్లు నిర్మించడం జరిగిందని, కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన పనులు, భద్రత చర్యలు తీసుకోవాలని మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ ఉద్యమద్రోహి కడియం



రఘునాథపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నడూ జై తెలంగాణ అనని తెలంగాణ ద్రోహి కడియం శ్రీహరిని చిత్తుగా ఓడించడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి చింతస్వామి అన్నారు. రఘునాథపల్లి ప్రెస్‌క్లబ్ భవనంలో సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను టీడీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, అలాంటి తెలంగాణ ద్రోహికి నియోజకవర్గంలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాన్ని చీల్చడానికి ప్రయత్నించిన ఘనత కడియంకు ఉందని, మంద కృష్ణను అరెస్టు చేయించిన మాదిగ ద్రోహి కడియం అని ఆవేదన వ్యక్తంచేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు కడియం శ్రీహరికి ఓటుహక్కులేదని, దళిత దొరగా వ్యవహరించే కడియం శ్రీహరిని చిత్తుగా ఓడించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పనిచేసే వారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కార్తీకమాసం వేడుకలు



చిల్పూర్, నవంబరు 27 ప్రభాతవార్త :

శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూరు గుట్ట వెంకన్న స్వామి ఆలయంలో సోమవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలను సామూహికంగా భక్తులు నిర్వహించుకున్నారు. సాయంత్రం అష్టోత్తర దీపారాధన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బి.రవీందర్ శర్మ, కృష్ణమాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్




రఘునాథపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త :

తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఉన్నత విద్యనభ్యసించిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి మారపాక రమేష్ అన్నారు. రఘునాథపల్లి ప్రెస్‌క్లబ్ భవనంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే ఉద్యోగాలు వస్తాయని గంపెడాశతో ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తంచేశారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల ఊబిలోకి నెట్టారని, దళితబంధు బీఆర్ఎస్ రాబందుగా మారిందని, బీఆర్ఎస్ పాలనలో నిజమైన పేదలకు న్యాయం జరగలేదని, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు.

## దేవాలయాలలో కార్తీక శోభ



**తరిగొప్పుల, నవంబరు 27 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని దేవాలయాలు కార్తీకశోభను సంతరించుకున్నాయి. కార్తీక పౌర్ణమి పండగ సోమవారం అయినందున భక్తులు అధికసంఖ్యలో ఆలయాలను దర్శించుకున్నారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని శ్రీకృష్ణ గీతా మందిరంలో భక్త మార్కండేయ భక్తాంజనేయ, శంభులింగేశ్వర స్వామి దేవాలయాలలో భక్తులు తెల్లవారుజామున దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సయంత్రం సమయంలో దీపాలు వెలిగించి కార్తిక దీపోత్స వాన్ని ఘనంగా నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.

## అచల యోగ ఫౌండేషన్‌లో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం



**బచ్చన్నపేట, నవంబరు 27 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని అచల ఫౌండేషన్‌లో సోమవారం ఘనంగా ద్వితీయ వార్షికోత్స వ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహాయోగి శ్రీ బ్రహ్మానంద రాపెల్లి శ్రీధర్స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అచల సిద్ధాంతోపన్యాసములు నిర్వహించారు. ఉదయం 4గంటలనుంచి 6గంటల వరకు సంగమేశ శతక గానము, మేలుకొలుపు, 6గంటలకు శ్రీ గురుగీతాపారాయణం, 9గంటలకు ఊరేగింపు, 10గంటల నుంచి 11గంటల వరకు భజన, 11నుంచి ఒంటిగంట వరకు గురుపూజ, ఒంటిగంట నుంచి 2గంటల వరకు తీర్థప్రసాదాలు, భోజనాలు, 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు భగవద్గీత 15వ అధ్యాయనం, 5నుంచి రాత్రి 9గంటల వరకు అచల సిద్దాంతోపన్యాసము వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాపెల్లిరాజు, శాంతయ్య భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు ఆర్థికసాయం

**పాలకుర్తి, నవంబరు 27 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలంలోని దర్దెపల్లి గ్రామానికిచెందిన విలేకరి జలగం రాము భార్య విజయలక్ష్మీ ప్రైవేట్ టీచర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని అమ్మచారిటబుల్ ట్రస్టు వారు పరామర్శించి 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను కాటబత్తిని సోమన్న ఎస్ఆర్ టీ పాయింట్ జన్మదినం సందర్భంగా బాధిత కుటుంబానికి ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందించారు. ఈకార్య క్రమంలో మృతురాలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాలు అందచేత



**దేవరుప్పుల, నవంబరు 27 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలకేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు ఏలసుందర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాఠశాల విద్యార్థులందరికి స్కూల్ బ్యాగులు, నోట్‌పుస్తకాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ విద్యార్థులు దాతలు, ప్రభుత్వం అందచేస్తున్న సహకారాన్ని వినియోగించుకుని ఉన్నతంగా చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోచదివే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్, మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ, గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీ చేతిలో ఉంది అభ్యర్థుల భవితవ్యం..!

**-ట్రయంగిల్ ఎట్ గేమ్ పరకాల**

**-ప్రధానంగా కాంగ్రెస్-బిఆర్ఎస్ మధ్యే పోటీ?**




**(పరకాల-ప్రభాతవార్త)**
పరకాల నియోజకవర్గంలో రాజకీయం రసకందాయకంలో పడింది. చివరికి ప్రచారం గడువు ముగిసే తశకు చేరుకుంది. ఈ క్రమంలో మక్కోణపు పోటీ నెలకొన్న పరకాల సెగ్మెంట్‌లో ప్రదానంగా కాంగ్రెస్ బిఆర్ఎస్‌ల మధ్యనే పోటీ నెలకొని పరిస్థితులు నెలకొన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇంటింటికి గడప గడపకు ప్రచార హోరు చేసుకుంటున్నది. ఇంటి తలుపులు తెరుచుకోకముందే ఆయా పార్టీల వర్గీయులు ఇంటి ముందు సాక్షాత్కరిస్తూ ఓటర్లను ఓటు వేయాలని గుర్తును చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రచారంలో పాల్గొంటున్న వారికే తాయిలాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా జనం విమర్శిస్తున్నారు. ప్రధాన పార్టీలు తమ గ్యారంటీలు, భరోసా, సకల జనుల సంక్షేమం అంటు ఆయా పార్టీ ప్రచార హోరుతో రోతపుట్టిస్తున్నాయని విమర్శించేవారు లేకపోలేదు. ఆ మూడు ప్రధాన పార్టీల వాగ్దానాల ధాటి ఎవరిని ఒడ్డుకు చేరుస్తుందో అన్నది ఇక్కడ ప్రశ్నార్థ. అంతేకాకుండా ఏ ప్రాంతీయ పార్టీ అయినా రెండు పర్యాయాలకు మించి తెలుగు రాష్ట్రాల్లో అధికారం చేపట్ట లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి తెలుగుదేశం పార్టీని ఉదాహరణగా చూపుతున్నారు. ఎన్టీఆర్ పార్టీని జాతీయ పార్టీగా స్థాయికి తీసుకువెళ్లారని, అలాగే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి జాతీయ పార్టీగా ఆవిష్కరితం చేయడం పట్ల కూడా రాజకీయ దురందులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఓటరు మహాశయా! నీ చేతిలో ఉంది అభ్యర్థుల భవితవ్యం..!




## పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తాం



**మహబూబాబాద్, నవంబర్27, ప్రభాతవార్త**
పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తామని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజు, రాష్ట్ర ఎన్నికల అధికారులు సర్ఫరాజు లోకేష్‌కుమార్ తదితరులు పాల్గొని రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక వివరిస్తూ ఎన్నికల నిబందనల మేరకు ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చేపట్టామని, హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈవీఎంలు వివిప్యాట్స్ భద్రతకు చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ సిబ్బంది కేటాయింపు జరిగిందని రాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పిర్యాదుల మేరకు తక్షణం స్పందిస్తున్నామని తెలిపారు. ఏపిక్‌కార్డుల పంపిణీ పూర్తి చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 5మోడల్, 5మహిళా పోలింగ్ కేంద్రాలు, పిడబ్ల్యూడి1, యూత్1 మొత్తంగా 12ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ అధికారులు ఎన్నికల్లో అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి పిర్యాదుకు తప్పనిసరిగా సమాదానం ఇవ్వాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, నోడల్ అధికారి సూర్యనారాయణ, డోర్నకల్ నోడల్ అధికారి సుధాకర్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద, ఎలక్షన్ వ్యయ ఖర్చుల అధికారి ఖుర్షీద్, ఆర్‌టిఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

**-నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ధి మురళినాయక్**



**మహబూబాబాద్, నవంబర్27, ప్రభాతవార్త**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని తద్వారా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి డాక్టర్ మురళినాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 29వ వార్డులో సిపిఐ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించగా కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి వస్తున్న ఆధరణ చూస్తుంటే సంతోషంగా ఉందని ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను వెంటనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. హరీష్‌రావు చేసిన వాఖ్యలతో రైతులకు అన్యాయం జరిగిందని రైతుబంధు రాకుండా చేశారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళినాయక్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పోస్టల్ బ్యాలెట్‌కు అనుమతి కల్పించాలి

భూపాలపల్లి, నవంబర్27, ప్రభాతవార్త

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో విధులకు తీసుకున్న సింగరేణి క్లరికల్ స్టాఫ్‌కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని భూపాలపల్లి ఏరియా ఐఎన్‌టియుసి మినిస్ట్రీయల్ స్టాఫ్ ఇంచార్జీ షేక్ హుస్సేన్ ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బందిగా రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న టీచర్లు, ఇతర డిపార్ట్‌మెంట్‌లతో పాటు సింగరేణిలో పనిచేస్తున్న క్లరికల్ స్టాఫ్‌ను విధులు నిర్వహించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు అప్లై చేయటానికి కలెక్టర్ కార్యాలయంకు వెళితే ఒకటికి రెండు సార్లు తిప్పించుకొని గడువు ముగిసిందని నోడల్ ఆఫీసర్ చెప్పడం జరిగిందన్నారు. సింగరేణికి చెందిన ఎన్నికల విధులు కేటాయించిన వారికి సత్వరమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించుకునేందుకు అవకాశం కల్పించాలని, లేని పక్షంలో విధులకు గైర్హాజర్ అవుతామని షేక్ హుస్సేన్ వెల్లడించారు.

## వైభవంగా కార్తీక మాసోత్సవం



భూపాలపల్లి, నవంబర్27, ప్రభాతవార్త

కార్తీక మాసోత్సవం సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించు కున్నారు. పట్టణంలోని పలు దేవాలయాలు మహిళలు కార్తీక మాసంను పురస్కరించుకొని వత్తులతో దీపారాధన కార్యక్రమంను జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయం, గీతామందిరం, ఆంజనేయస్వామి ఆలయం, శ్రీసీతారామ ఆలయంకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించి, వత్తులను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

## ఓటుతో సరియైన వ్యక్తిని ఎన్నుకోవాలి

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:

ఓటు అనే వజ్రాయుధాన్ని సక్రమంగా వినియోగించి సమాజానికి ఉపయోగపడే సరియైన వ్యక్తిని ఎన్నుకోవాలని బహుజన సమాజ్‌పార్టీ ఇల్లందు నియోజకవర్గ అద్యక్షులు అజ్మీర వెంకన్న సూచించారు. రాజ్యాంగ ధినోత్సవం సందర్భంగా పార్టీ ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఓటు సద్వినియోగంను వివరించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమోదించిన ధినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ఓటును సక్రమంగా వినియోగించుకొని సరియైన సమాజాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎటువంటి ఒత్తిడీ, ప్రలోభాలకు లోనుకాకుండా ఎస్సి, ఎస్టి, బిసి,మైనార్టిల హక్కుల కోసం పోరాడే బాదావత్ ప్రతాప్ ఏనుగు గుర్తుపై వేసి మద్దతు తెలపగలరు. ఈకార్యక్రమంలో నాయకులు పాండు, జీవన్, నవీన్, సంతోష్, వాక్య, తదితరులున్నారు.




# దొరల గడీలను బద్దలు కొట్టాలి

**బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి రాజకీయ పార్టీలే**

**బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యం కోసం బీజేపీకి ఓటేద్దాం**

**మన ఆడబిడ్డ కీర్తిరెడ్డిని గెలిపించుకుందాం**

భూపాలపల్లి, నవంబర్27, ప్రభాతవార్త




బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతి రాజకీయ పార్టీలే అని, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యం కోసం బీజేపి ఓటేద్దామని భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రోడ్డులో బీజేపీ అభ్యర్థి ప్రచారం నిర్వహించి బీజేపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ కుటుంబపాలన వలన సింగరేణి సర్వనాశనం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 వేల 500 కోట్ల మిగులు బడ్జెట్ కలిగి కళకలలాడిన సింగరేణి సంస్థను కేసిఆర్ ప్రభుత్వం దోపిడి అవినీతితో నేడు యాజమాన్యం బ్యాంకుల వద్ద 10 వేల 800 కోట్లు అప్పులు తెచ్చి సింగరేణి నిండా మునిగేందుకు కారణమయ్యారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం జూలై 2023 వరకు విద్యుత్ కంపనీలు బకాయి పడ్డాయని, టిఎస్ జెన్‌కో 5 వేల 83 కోట్లు, టిఎస్‌పిసిసి 25 వేల 500 కోట్ల రూపాయలు బకాయి పడ్డాయని ఆరోపించారు. బకాయి పడిన 26 వేల కోట్లతో సింగరేణిలో 55 నూతన బొగ్గు గనులు తవ్వే అవకాశం ఉందని, 5 వేల మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు రావాలని చెప్పారని, వారసత్వ ఉద్యోగాల పేరుతో మెడికల్ బోర్డు మాఫియాతో కార్మికుల రక్తం తాగుతున్న కేసిఆర్ సర్కార్‌ను ఈ ఎన్నికల్లో సాగనంపాలన్నారు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 967 చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం 470 చెల్లించటం ఎంత దోపిడికి గురవుతున్నారో ఆలోచించుకోవాలని కోరారు. ఓపెన్‌కాస్టుల్లో కాంట్రాక్ట్ వారితో బొగ్గు వెలికితీత పనులను అప్పగించటంలో బిఆర్ఎస్ పాత్ర ఉందని ఆరోపించారు. అంతే కాకుండా కాంగ్రెస్ దేశంలో పదవిలో కొనసాగిన క్రమంలో అనేక కుంభకోణాలు చేయటం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు ఎన్నో కోట్లు నష్టం జరిగిందని, ఈ క్రమంలో కుంభకోణాల కాంగ్రెస్, అవినీతి బిఆర్ఎస్‌లకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. ఈ ప్రచారంలో జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన మావోల వాల్ పోస్టర్లు

**-బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని కరపత్రాల్లో పేర్కొన్న వైనం**

**-మహదేవపూర్ ఏరియా కమిటీ పేరిట వెలిసిన మావోల వాల్ పోస్టర్లు**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలంలో మావోయిస్టు పార్టీ పేరిట వెలిసిన కరపత్రాలు జిల్లాలో కలకలం రేకెత్తిస్తోంది. ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే మారు మూల అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినప్పటికీని మావోల కరపత్రాలు వెలువడంతో ఒక్కసారిగా పోలీసులు అలెర్ట్ అయ్యారు. కరపత్రాల విషయంలో పోలీసులు ఆరా తీస్తు, అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. పలిమెల మండలం ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుత రాజకీయ ఎన్నికల నేపథ్యంలో కరపత్రాలు వెలువడడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ములుగు జిల్లాలో మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్నికలను నిలిపి వేయాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెలలో కరపత్రాలు వెలువడ్డాయి. సోమవారం తెల్లవారేసరికి పలిమెల మండలకేంద్రంలో సర్వాయిపేట రహదారిలో ఒకచోట, కల్వర్టుకు మరో ప్రదేశంలో మావోయిస్టు ఏటూరునాగారం మహదేవపూర్ ఏరియా కమిటీ పేరిట వాల్ పోస్టర్‌లు వెలిశాయి. విడుదల చేసిన పోస్టర్‌లలో దళితులారా ఓట్ల కోసం వస్తున్న రాజకీయ పార్టీల నాయకులను నిలదీసి సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించేంత వరకు బూటకపు ఎన్నికలను బహిష్కరించండని, సమాజంలో వివక్ష, సాంఘీక బలవంతాలను రూపుమాపుగ లరా అని ప్రశ్నించాలని లేఖలో ఉంది. భూమి లేని దళితులకు 5ఎకరాల సాగు భూమిని ఇస్తారా..? ఎస్సీల్లో ఏబీసీడి వర్గీకరణ అమలు చేస్తారా..దళిత పేదలందరికీ దళితబంధు వర్తింపజేయగలరా అంటూ ఇట్టి డిమాండ్లను పరిష్కరించాలని పాలక పార్టీల ముందు పెట్టి ప్రశ్నించాలని పోస్టర్లు వెలిశాయి. దీంతో మావోల కరపత్రాలు వేయడంతో, ఎప్పుడూ ఏక్షణం ఏం జరుగుతుందోనని, అటవీ గ్రామాల్లోని ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

# అభివృద్ధికి పట్టం కట్టాలి

**-అభివృద్ధి విపక్షాలకు కనబడటం లేదా?**

**-పదేండ్లలో పరకాల పట్టణ ప్రగతికి బాటలు**

**-ఎన్నికల వేళ వచ్చే మోసగాళ్లతో జాగ్రత్త**

**-కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రాజ్యమే**

**-మోసారి ఆశీర్వదించండి యువత భవిష్యత్‌కు బాటలు వేస్తా**

**-పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, నవంబర్ 27, ప్రభాతవార్త

అభివృద్ధికి పట్టాం కట్టాలని, కాంగ్రెస్‌కు ఓటుస్తే చీకటి రాజ్యమే అని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరకాలలో చేస్తున్న అభివృద్ధి విపక్షాల కంటికి కనబడటం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పనిగట్టుకొని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లలో ప్రభుత్వ చేసిన అభివృద్ధి కాంగ్రెస్ నేతలకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. విపక్ష నేతల అసత్య ప్రచారాలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ నేతృత్వంలో పరకాల మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజలు గత ప్రభుత్వాలు, గత పాలకుల పనితీరు, నేడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు. సిఎం కేసిఆర్ సహకారంతో ప్రజల ఆశీస్సులతో పరకాల రూపురేఖలు మార్చి అభివృద్ధి సంక్షేమంలో ఎంతో పురోగతిని సాధించుకున్నామని తెలిపారు. పరకాల ప్రజల చిరకాల కోరిక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకొని నూతన కార్యాలయం నిర్మాణం, పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలో దామెర, నడికూడ నూతనంగా మండలాలు ఏర్పాటు చేసుకొన కార్యాలయాలు నిర్మించుకున్నామని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో 100 పడకల ఆసుపత్రి త్వరలోనే ప్రజలు అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. రేవూరి ప్రకాష్‌రెడ్డి టిడిపి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నన్ను ఎదగకుండా అడ్డుపడింది నువ్వుకదా. అన్నారు. కార్యకర్తలను ఓర్వలేనిగుణం. నిలెవల్ల అహంకారం గల వాడివి నువ్వు... నన్ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో వందలాది కోట్ల రైల్వేలైన్ కాంట్రాక్టు పనులు చేసిన రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల నియోజకవర్గ ప్రజలకు చేసిందేమిటో తెలపాలన్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకొని నేను ఏ పని అయిన నేను చేస్తాను. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. మూడు తర్వాత తెలంగాణలో ఆ పార్టీల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపరులను జైలుకు పంపుతాం

- కెసిఆర్ ప్రభుత్వాన్ని విసిరిపారేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు- డిసెంబరు 3తర్వాత కనపడదు -బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే -మానుకోట సభలో మోడి

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కెసిఅర్ ప్రభుత్వంను ప్రజలు ఏ మాత్రం భరించే స్థితిలో లేరని ఈ ప్రభుత్వంను విసిరి పారేయడానికి సిద్దంగా ఉన్నారని డిసెంబరు 3తర్వాత ఈ ప్రభుత్వం కనపడదని ప్రదాని నరేంద్ర మోడి అన్నారు.సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ప్రదాని మాట్లాడుతూ తెలంగాణాను కాంగ్రెస్ బిఅర్ఎస్ కూడబలుకొని నాశం చేశారని తెలంగాణ ప్రజలు ఒకరోగాన్ని తగ్గించుకోవడం కోసం మరోరోగాన్ని తెచ్చుకోరని ఇది తెలంగాణ ప్రజల్లో కన్పిస్తుందని అందుకే ఈసారి ప్రజలు తెలంగాణాలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నారని నాకు నమ్మకం కూడా ఉందని అన్నారు.బిజెపి అదికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బిసి సియంను చేస్తామని అదేవిదంగా అన్నివర్గాలకు అన్నిప్రాంతాలకు మంత్రి వర్గంలో ప్రదాన్యత ఇస్తామని తెలిపారు. మెదటి సారి తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అన్నారు.అవినీతి చేసిన బిఅర్ఎస్ నేతలను జైలుకు పంపడం ఖామని అయితే తెంలగాణాలో బిజెపి ప్రభుత్వం వచ్చినవెంటనే కెసిఅర్ కుటంబంను ఇరిగేషన్ కుంభకోణంలో భూమాఫీయాలో ఎడ్యూకేషన్‌లో పేపర్‌లీకులో అవినీతి చేసినవారందని విడిచిపెట్టమని అందుకు ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని కోరారు.బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈరెండు పార్టీలు మతరాజకీయాలు చేస్తూ అవినీతికి పాల్పడూతూ శాంతి భద్రతలను నాశనం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలపట్ల ప్రజలు జాగురతతో ఉండాలని కోరారు.ఈరెండు పార్టీలు దళితులను బిసిలనుమోసం చేశారనిఅన్నారు. బిజెపి వనజాతి గౌరవం కోసం .స్వాతంత్రసమరయోదుల కోసం రాంజీ,గోండు కొమరం బీమ్‌ల మ్యూజియంలను హైదరాబాద్‌లో తయారు అవుతందని సమ్మక్క సారలమ్మమేడారం జాతరను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడం కోసం ములుగులో గిరిజన యూనివర్శిటికి సమ్మక్క సారలమ్మ పేరును ఏర్పాటు చేశానని తెలిపారు. మాదిగ సముదాయం పట్ల అన్యాయం జరిగిందని దీనిని తాముగుర్తించామని అందుకే ప్రభుత్వం ఒక కమిటినీ ఏర్పాచేసిందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన పక్రియ పడుస్తుందని సామాజిక న్యాయంబిజెపితోనే సాద్యమన్నారు.సన్న చిన్నకారు రైతులకు నేరుగా తమ ప్రభుత్వం వారిఖాతాలోనే జమచేస్తుందన్నారు.పెట్రోలు డిజిల్ అహారదరలు పెరగినా ప్రజలమేలుకోసం తమ ప్రభుత్వం దరలను తగ్గించిందని యూరియాకుసంబందించి కూడా 300వందలు తగ్గించామన్నారు.కాని రాష్ట్రంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదని దీన్ని బట్టె అర్దంచేసుకోచ్చు.ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఏలాంటి ప్రేమ ఉందో అర్దం చేసుకోచ్చు. నీళ్ల ,నిదులు ,నియామకాల విషయంలో మోసం చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఇవ్వాలని అప్పుడే న్యాయం జరుతుందని అబివృద్ది జరుతుంది పెట్టుబడులు వస్తాయి గ్రామాలు పట్టణాలు అబివృద్దిచెందుతాయి.అదునిక మౌళిక వసతులు కల్పించబడుతాయి. మోసపోతే గోసపడుతరు. తెలంగాణ ప్రజలు ఈసారి బిజెపిని గెలిపించడం కోసం సిద్దంగా ఉన్నారనే దీమాను వ్యక్తం చేశారు,మానుకోటలో బిజెపి అభ్యర్దులను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు మోడి మాట్లాడటానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యేఅభ్యర్ది హుస్సేన్‌నాయక్ మాట్లాడారు.ఈ సభకు ప్రజలు బారిగా తరలిరావడంతో బిజెపి నేతల్లో అనందం కన్పించింది.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉంది



పెద్దవంగర,నవంబర్27,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావు భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని సర్పంచ్ గాజుల శోభ, ఎంపిటిసి ఎర్ర సబిత అన్నారు. సోమవారం మండలంలోని కొరిపెల్లి గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఓటువేసే ముందు సమైక్య పాలనలో జరిగిన అన్యాయాలను, పడ్డ కష్టాలను గుర్తుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్‌రెడ్డి, మండల నాయకులు విశ్వనాథుల జ్ఞానేశ్వర్, నవీన్‌కుమార్, యాకుబ్, చిరంజీవి, ఊహ, దాసు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటపై ఆశలు పెంచిన మోడి

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

సోమవారం జిల్లాకేంద్రంలో మోడి ముఖ్యఅతిగా వచ్చిమాట్లాడిన సభకు బారిగా వేలాది మంది తరలిరావడంతో మానుకోట సీటుపై బిజెపి లో అశలు పెరిగాయి.మోడి మాట్లాడిన తీరు కూడా ప్రజలు అకట్టుకున్నాడు.హిందీతో పాటు తెలుగులో మాట్లాడిన తీరుకు ప్రజలు పిధా అయ్యారు. బి అర్ఎస్ అవినీదిలో కూరుకుపోయ్యింది జైలుకే అని చెప్పడం కాంగ్రెస్‌పై కూడా నిప్పులు చెరిగారు.మానుకోటలోబిజెపి బలం పెద్దగా లేకపోయినా మానుకోట ఎమ్మెల్యే అభ్యర్ది హుస్సేన్ నాయక్ మాత్రం గత 5సంవత్సరాలుగా ఈప్రాంతంనే అంటిపెట్టుకుని ఉండటం ఇతని సొంత మండలం కూడా ఇదే నియోజకవర్గంలోఉండటంతో గూడూరు మండలంలో బలమైన క్యాడర్ ఉంది.జిల్లా కేంద్రంలోనేఉంటే అన్ని మండలాలలో గ్రామశాఖలు ఏర్పాటు చెయ్యడం హుస్సేన్ నాయక్‌నే ఎమ్మెల్యే అభ్యర్దిగా పోటిలో నిలబెట్టిన నాటి నుండి ఇంటింటికి వెళ్లుతూ పాదయాత్ర చేసినప్పటికి పోటి బిఅర్ఎస్ కాంగ్రెస్‌మద్యనే అనుకున్నప్పటికా సోమవారం జరిగిన మోడి సభతో ముగ్గురిమద్యపోటిగా మారింది అయితే మోడి సభకు ఊహించనా రీతిలో జిల్లాకేంద్రంలోని బలమైన రెండు వ్యాపార వర్గాలు బలమైన ఓటు బ్యాంకు ఉన్న అ సామాజిక వర్గాలు వచ్చా ముందువరుసలోనే ఉండటమేగాక మోడి గొంతుతో గొంతుకలిపారు వేదిక పైనుండి జై శ్రీరాం అని నాదాలు వస్తే ఇక్కడి నుండి కూడా జైశ్రీరాం నినాదాలు మారు మ్రోగినవి అట్లనే రాజస్థాన్ గుజరాత్‌కు చెందిన వారు మానుకోటలో బారరిగానే వ్యాపారాలు చేస్తున్నారు ఈసభకు వాళ్లు తమ షాపులను హోటళ్లను అదేవిదంగా అరెండు సామాజిక వర్గాలు కూడా తమ వ్యాపారాలను బంద్ చేసుకుని ఈ సభకు రావడంతో ఈ సారి జరిగే ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాలు కూడా కీలకంగా ఉండే అవకాశం ఉంది .అయితే 2018లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు సామాజిక వర్గాలు ఎవ్వరి వైపుగా మొగ్గుచూపారో తెలియదు కాని ఈసారి ఈవర్గాల ఓట్లు గతంలో వేసిన పార్టీకి కాకుండా మరోపార్టీకి ఓట్లువేస్తే ఫలితాలలో తేడా వచ్చెఅవకాశం ఉంది.మోడి సభవల్ల ఓట్లు తారుమరు అయ్యేఅవకాలేఎక్కువ కన్పిస్తున్నాయి బిజెపి అభ్యర్దిలో మాత్రం ఈ సభను అదేవిదంగా మానుకోటలో బలమైన ఓటుబ్యాంకు ఉన్న సామాజిక వర్గాలుఈసభకు వారే స్వచ్ఛందంగా రావడం సభకు ముందు వరుసలోనే ఉండి మోడి గొంతుతో గొంతుకల్పడం ఇదింతా చూస్తుంటే బిజెపి అభ్యర్ది హుస్సేన్ నాయక్‌లో కొంత అశలు పెరిగినప్పటికి,బిఅర్ఎస్ కాంగ్రెస్‌లో మాత్రం ఏదోఒక పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో గతంలో ఈ ఓట్లు ఏపార్టీకి పడ్డాయో అనేది కూడా అర్ధగాని స్థితి. దీంతో కాంగ్రెస్ బిఅర్ఎస్ నాయకులు మాత్రం కొంత గందరగోళంగా ఉన్నారు.చివరికి ఈరెండు సామాజికవర్గాల వల్ల కాంగ్రెస్, బిఅర్ఎస్‌లో ఏపార్టీకి నష్టం జరుతుందో చూడాలి. దేశ ప్రదాని మానుకోటకు మెదటిసారిగా రావడంతో మోడిని చూడటం కోసం కూడా జిల్లాతో పాటు పట్టణంలోని అనేకమంది పార్టీలకు అతితీతంగా వచ్చారు.మొత్తానికి సభకుఅంచనాకు మించి జనం రావడం, ఇదే సమయంలో కార్యకర్తల్లో జనంలో మోడి జోష్ నింపడం బిజెపి నేతల్లో పట్టరాని సంతోషం వ్యక్తమైంది. ఈ సభలో మహబూబాబాద్,పినపాక,ఇల్లందు,ములుగు,డోర్నకల్ ఎమ్మెల్యేలఅభ్యర్దులతోపాటు గరికపాటి మోహన్‌రావు, రాచంద్రునాయక్ ,రాజవర్దన్‌రెడ్డి ఎమ్మెల్యేఅభ్యర్దులు గిరిజనుల తెలంగాణ గాందీ రవింద్రనాయక్,హుస్సేన్‌నాయక్ సంగీతతో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు శ్యాం, కిరణ్ సందీప్ ఉన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది



మహబూబాబాద్, నవంబర్27,ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లిం మైనార్టీ జెఎసి నాయకులు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యర్థి భూక్య మురళినాయక్ గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేస్తామన్నారు. కర్ణాటకలో బిజెపిని ఓడించడానికి ముస్లింలు అందించిన ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ముస్లింలు కూడా బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీకి ముస్లింల మద్దతు ఎప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఉమామురళినాయక్, సిపిఐ నాయకులు అజయ్‌సారధి, కాజీపేట దర్గా పిఠాధిపతి జనాబ్ ఖుస్రోపాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీల్, ఆదిల్‌బాయ్, సాదిఖ్, అడ్వకేట్ చంద్ పాషా, జమీల్, ఇక్బాల్, ఖాజా, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయం

నెల్లికుదురు,నవంబర్27,ప్రభాతవార్త

పేపర్‌లీకేజిలు, లిక్కర్‌స్కామ్‌లు చేసిన బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో పతనం తప్పదని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పట్టణశాఖ అధ్యక్షుడు రత్నారపు యాకయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రసిడెంట్ మౌనేందర్, పులి వెంకన్న, బ్లాక్‌కాంగ్రెస్ కార్యదర్శి పూర్ణచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజేష్‌లతో కలసి మాట్లాడుతూ కబ్జాకోరు బిఆర్ఎస్‌కు కన్నతల్లిలాంటి కాంగ్రెస్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికల పోరులో ప్రజలు కాంగ్రెస్‌వైపు నిలిచి బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్పా నేటికి నెల్లికుదురు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను పక్కాగా అమలు చేస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాకయ్యగౌడ్, వార్డు సభ్యులు బత్తిని మల్లయ్య, పులి శ్రీను, రంగస్వామి, రవి, గుగులోతు నరేష్, పూర్ణచందర్, కొమురెల్లి, వీరేష్,వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ప్రచారాన్ని నిలిపివేయాలి

మహబూబాబాద్,నవంబర్27,ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లి ఎన్నికల ఈ నెల 30న ప్రారంభమవుతున్నందున నేడు సాయంత్రం 5గంటల లోపు ఎన్నికల కమీషన్ నిబందనల మేరకు ప్రచారం నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసిలో పోలీస్, జిల్లా నోడల్ అధికారులు, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు సాయత్రం 5గంటల తర్వాత ఎటువంటి ప్రచారం చేయరాదన్నారు. ప్రెస్‌మీట్‌లు, ఇంటర్వ్యూలు ఇవ్వరాదన్నారు. అలాగే ప్రచారానికి సంబందించి అనుమతులు ఇవ్వరాదని అధికారులను ఆదేశించారు. అలాగే నియోజకవర్గానికి సంబందం లేని వారు ఉండరాదన్నారు. పోలీస్‌శాఖ హోటల్స్, ఫంక్షన్‌హాల్స్‌లపై దాడులు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ అధికారులు మద్యంవిక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100మీటర్ల దూరంలో ఉండాలని, 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో



అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్సి చెన్నయ్య, రిటర్నింగ్ అధికారులు అలివేలు, నర్సింహరావు, డిఎస్పి సత్యనారాయణ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, పార్టీల ప్రతినిధులు మార్నేని వెంకన్న, నీరుటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీలకే పోటీనిస్తున్న చెన్నమనేని శ్రీనివాస్‌రావు

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం నుండి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో పాటూ బీఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌తో పాటూ స్వతంత్ర అభ్యర్థులను కలుపుకొని మొత్తం 15మంది పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుండి నర్సింగరావు, బీజేపీ నుండి ధర్మపురి అరవింద్, బీఆర్ఎస్ నుండి సంజయ్‌కుమార్‌లు పెద్ద ఎత్తున్న ప్రచారాలు నిర్వహిస్తు తామంటే తాము గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుండి చెన్నమనేని శ్రీనివాస్‌రావు పోటీలో ఉన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారాలు చేపడుతూ సింహం గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారాలు సాగిస్తున్నాడు.



ఇప్పటికే ఎవరి అంచనాల్లో వారు ఉంటే శ్రీనివాస్‌రావు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాడు. గల్ఫ్ ఏజెండా, షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని, రైతులకు అండగా ఉంటామన్న ప్రధాన లక్ష్యంగా ముందుకు రావడం, కోరుట్ల నియోజకర్గంలో సుమారు 20వేలకు పైగా గల్ఫ్ కార్మికులు ఉండడం, వారి కార్మికుల ఓటు శ్రీనివాస్‌రావుకే మద్దతు ప్రకటిస్తూ గల్ఫ్ జేఏసీలు తీర్మాణాలు చేయడంతో శ్రీనివాస్‌రావుకు కలిసి వచ్చే విషయం. కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 2లక్షల 40వేల ఓట్లుండగా అందులో సుమారు గల్ఫ్ కార్మికులు, రైతులు 60వేలకు పైగా ఉండడంతో వారిపైనే ఆశలు పెట్టుకోవడంతో తాను కూడా ప్రధాన పార్టీలకు ధీటుగా సమాధానం చెబుతానని ఆశతో ఉన్నారు. ఏది ఏమైనప్పటికి కోరుట్లతో చెన్నమనేని శ్రీనివాస్‌రావును కలుపుకొని చతుర్ముఖ పోటీ నెలకొంది. నేటి సాయంత్రం 5గంటలకు ప్రచారాలకు తెరపడనుండగా, తెరవెనుక ప్రచారాల్లో ఎవరు ముందుంటే ఆ అభ్యర్థి విజయం సాధించే అవకాశాలుంటాయని పట్టణ ప్రజలు ముచ్చటిస్తున్నారు.

# సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలి

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఈ ఎన్నికల్ల కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా సంజయ్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహించారు. అలాగే పట్టణానికి చెందిన కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి, సామాజిక సేవకుడు మునీర్, ప్రకాశంరోడ్‌కు చెందిన యువకులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుండి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకున్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, కళ్యాణలక్ష్మి, సీయం రిలీఫ్‌ఫండ్ వంటి పథకాలు ప్రజాధారణ పొందాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారం చేపట్టబోతుందని, కోరుట్ల ఎమ్మెల్యేగా సంజయ్‌కుమార్ ఘన విజయం సాధిస్తున్నాడన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇప్పటికే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,



మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, నాయకులు అనవ్వర్, రహీంపాషా, భూపెల్లి నగేష్, నసీరుద్దీన్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం : ఓయూ జేఏసీ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నిధులు, నియామకాల కోసమని, కానీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని ఓయూ జేఏసీ అధ్యక్షుడు గజ్జెల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్‌లు అన్నారు. పట్టణంలోని పాటూ మండలంలోని అయిలాపూర్, మాదాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓయూ పరిధిలో సుమారు 10లక్షల మంది కోచింగ్ సెంటర్‌లలో డబ్బులు ఖర్చు చేసి పరీక్షలు రాస్తే తీరా లీకేజీల పేరుతో పరీక్షలు రద్దు చేసి నిరుద్యోగుల కడుపుకొట్టారన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ రాకా చాలా మంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోయే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతి సైతం ఇవ్వలేకపోయిందన్నారు. నిరుద్యోగులకు ఎంతో నష్టం చేసిన బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు విష్ణు, చిట్టి రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

**రాయికల్, ప్రభాతవార్త**

మండలంలోని చెర్లకొండాపూర్, ఇటిక్యాల్, రామారావుపల్లె, మూటపల్లి, ఒడ్డెర కాలనీ, కొత్తపేట్ గ్రామాల్లో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో జరిగిన అభివృద్ధి, నేడు ప్రజలకు అందుకున్న సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు బేరిజు వేసుకొని అభివృద్ధి చేసే పార్టీకే ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. అర్హులైన బీడీ కార్మికులకు, వృద్ధులకు బీఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత పెన్షన్లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడైనా పేదింటి ఆడబిడ్డల పెళ్లికి పది రూపాయలైనా ఇచ్చి దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాణి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు రాజ్యలక్ష్మి, లావణ్యరాజేశం, తిరుపతి, వెంకమ్మ, తిరుమల్, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు మల్లారెడ్డి, నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# వాల్ పేయింటింగ్స్‌తో ఓటర్లకు అవగాహన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రేరణ యూత్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ఓటర్లకు వాల్ పేయింట్స్ ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. ఓటూ ఓడిపోకు – ప్రలోభాలకు పొంగిపోకు, ఓటరూ మేలుకో – భవిత ఏలుకో, స్వార్థ నాయకులు వద్దు – నిస్వార్థ నేతలే ముద్దు, నోటుకెందుకు తొందర – మంచి నాయకున్ని ఎన్నుకో ముందర, ఓటు వినయోగం మన భవిత, మన బాధ్యత, అనాలోచితంగా ఓటెయ్యకు – అవినీతిపరులకు చోటివ్వకు, బీరుకు పొంగకు –బిర్యానికి లొంగకు, డబ్బుకు, మద్యానికి లొంగకండి – నేతలను ప్రశ్నించే కోల్పోకు అంటూ ఓటర్లకు మేల్కొల్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరునగరి రమణ, పండిత్ మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహుడి గుడిలో కార్తీకశోభ



**ఇనుగుర్తి, సెప్టెంబర్27, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో ఉన్న లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు వేదపండితులు తిరునగిరి కృష్ణమాచార్యుని పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేది పండితులు మాట్లాడుతూ భక్తులు స్వచ్ఛందంగా సత్యనారాయణవ్రతంలో పాల్గొంటున్నారని ప్రతి యేటా కార్తికపౌర్ణమి సందర్భంగా నర్సింహస్వామి ఆలయంలో వేముల కవిత–శ్రీధర్ దంపతులు అన్నదాన ప్రసాదాన్ని అందించడం జరుగుతుందన్నారు. భగవంతుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దీకొండ యాకలక్ష్మి, రజిత, కళావతి, పద్మ, వినయ్‌బాబు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# టిపిఎఫ్ కరపత్రం ఆవిష్కరణ



**మహబూబాబాద్, నవంబర్27, ప్రభాతవార్త**

మతోన్మాదాన్ని, కార్పోరేటీకరణను వ్యతిరేకించాలని టిపిఎఫ్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గుగులోతు కిషన్‌నాయక్‌తో కలసి సోమవారం తెలంగాణ ప్రజాఫ్రంట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్ల నిధులు, నియామకాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్టం తెచ్చుకుంటే ఇప్పటి వరకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. హక్కులపై పోరాడే నాయకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేస్తూ అక్రమ కేసులు పెడుతూ ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే హక్కులకోసం పోరాటాలు చేసిన నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, కుమారస్వామి, ఉప్పలయ్య, రమేష్, వెంకన్న, సత్యనారాయణ, హన్మంతు పాల్గొన్నారు.

# అన్న గెలుపునకు మొక్కులు చెల్లించిన చెల్లె

**కురవి, నవంబర్27, ప్రభాతవార్త**

మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువాలని అతని సోదరి, కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ కాంగ్రెస్ నాయకురాళ్లతో కలసి కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం కందికొండ గుట్టపై మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, మహబూబాబాద్ నియోజకవర్గంలో అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ప్రజలకు కార్తీకమాస శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత వచ్చే కార్తీక పౌర్ణమి నాడు వచ్చి మొక్కు చెల్లించుకుంటానని తెలిపారు. కందికొండ నర్సింహస్వామి కొరిన కొర్కెలు తీర్చే కొంగుబంగారం అని అన్నారు. ఆమె వెంట మాజీ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, దేవి ఇతర నాయకురాళ్లు ఉన్నారు.

# కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం





### అలరించిన శివపార్వతుల కళ్యాణం

**గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శివాలయంలో సోమవారం రాత్రి నిర్వహించిన దీపోత్సవ వేడుక భక్తులకు కనువిందు చేసింది. ఈ వేడుకలో పెద్దెత్తున పాల్గొన్న మహిళలు అప్పటికే దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉంచిన ప్రమిదలను వెలిగించి దీపారాధన చేసారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలోని కణ్యాణవేదికపై శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి, ట్రెజరీ అధికారి చొక్కారావు దంపతులు ఈ కళ్యాణ వేడుకను చేయించారు. ఆలయ అర్చకుడు భానుశాస్త్రీ తన బృందంతో వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం అదే ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్వాలాతోరణ కార్యక్రమం కూడా భక్తులను ఎంతగానో అలరించింది. భక్తులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని తోరణాన్ని జ్వలింపజేసారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, ప్రతినిధులు గాదె సాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అన్ని సర్వేలు కాంగ్రెస్ గెలుపునే ప్రకటించాయి

**–కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్**

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**

ప్రజలు కా ంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారాని అన్ని సర్వేలు ఎన్నికల్లో కాం గ్రెస్ గెలుపునే ప్రకటించాయని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ఓటమి భయంతో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం




లేదన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పక్కా ఓటమి భయంతో తనకు మొగ్గు చూపని ప్రజలను శాపనార్థలు పెడుతూ ఏమి మాట్లాడుతున్నారో తెలియకుండా వ్యవహరిస్తున్నాడాని అట్టి వీడియోలు కూడా వైరలవుతున్నాయన్నారు. అలాగే బిజెపి అభ్యర్థి డబ్బులు, మద్యం పంచి గెలవాలని చూస్తున్నారాని కానీ ప్రజలు బిజెపి, బిఆర్ఎస్‌ల మాటలు, చేష్టలు నమ్మడానికి సిద్దంగా లేరని వారి చూపు కాంగ్రెస్ వైపు ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందె మారుతి బాపూజీ, ఇల్లెందుల రాజు, కంబ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్వింద్‌ను చిత్తుగా ఓడించి దళిత ఐక్యతను చాటాలి

**ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :**

బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను చిత్తుగా ఓడించాలని –తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ దళితులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కే ంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో దళితులపై దాడులు, అవమానాలు, వివక్షత, కొట్టి చంపడంలాంటివి జరుగుతున్న కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మందకృష్ణ మాదిగ బిజెపి దళిత వ్యతిరేక పార్టీ అని చెప్పి ఎస్సి వర్గీకరణ ప్రదాన శత్రువు బిజెపి అని చెప్పి ఇప్పుడు బిజెపితోనే ఎస్సి వర్గీకరణ సాధ్యమని చెప్పడం భావ్యం కాదన్నారు. బిజెపి పార్టీకి 30ఏళ్ళ ఉద్యమాన్ని మాదిగల ఓట్లను మూటకట్టి తాకట్టు పెట్టాడాని తెలిపారు. కేవలం ఆధికార దాహంతో మోసపూరితమైన మాటలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికే తప్ప మరేమి ఉండదని విమర్శించారు. కోరుట్ల బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ దళిత రక్షణ చట్టం ఎస్సి, ఎస్టిని అత్యాచర చట్టంను లొట్టపీస్ చట్టంగా మాట్లాడటం అవివేకమని తెలిపారు. ఇలా మాట్లాడిన ధర్మపురి అర్వింద్‌ను దళితులు ఏ విధంగా ఓట్లు వేయాలని ప్రశ్నించారు. మన సంక్షేమం కెసిఆర్‌తోనే సాధ్యమని కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణాను సస్యశ్యామలంగా పరిపాలన సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంహెచ్‌డి వ్యవస్థాపక అధ్యక్షుడు జున్ను కనకరాజుమాదిగ, టిఎంహెచ్‌డి జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం మాదిగ, మాదిగ సంఘాల ఫ్రంట్ అధ్యక్షుడు కొక్కెర భూమన్న, ఇబ్రహీంపట్నం మండల మాదిగ సంఘం అధ్యక్షుడు బొమ్మన గణేష్, చిట్యాల వినోద్, ఇటుక గోపి, వెంకటేష్, వెంకటేష్, రమేష్, అరుణ్, కనుక జగన్, ప్రవీన్, తదతరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి షేర్ నర్సారెడ్డి

**మెట్‌పల్లి – ప్రభాతవార్త :**

రాష్ట్ర టిపిసిసి కార్యదరి ్శ, ప్రముఖ న్యాయవాది షర్ నర్సా రెడ్డి పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే నర్సా రెడ్డికి కండువ కప్పి సోమవారం పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు, కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నర్సా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఒజ్జల శ్రీనివాస్, వెల్మల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## అనసూర్య మృతి పార్టీకి తీరనిలోటు




**కేసముద్రం రూరల్,నవంబర్27,ప్రభాతవార్త**

ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనసూర్యక్క మరణం పార్టీకి, మహిళ ఉద్యమానికి తీరనిలోటని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో మండల సహాయ కార్యదర్శి అన్నారపు హన్మంతు అధ్యక్షతన జరిగిన సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనసూర్యక్క గత 25సంవత్సరాలుగా విప్లవోద్యమంలో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. ప్రధానంగా మహిళల సమస్యలపై, మద్యపాన నిషేదంపై, పోడుభూమి సమస్యలపై పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఆమె ఆశయం కోసం ఉద్యమించాలన్నారు. ఈ సభలో సామ పాపయ్య, చంద్రమౌళి, సరస్వతి, వీరన్న, తులస్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలి



**కేసముద్రంరూరల్,నవంబర్27,ప్రభాతవార్త**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య మురళినాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క బీదవానికి డబుల్‌బెడ్‌రూం ఇల్లు రాలేదని, నిజమైన పేద దళితునికి దళితబంధు రాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంద బుచ్చిరాములు, పందుల నాగేంద్రబాబు, పాల్వాయి వెంకటేశ్, ప్రభాకర్,నారాయణ, సురేష్, సారయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

**ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త:**

ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమని ములుగు జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలిసి సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పై కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణ సామాగ్రి, పోలింగ్ కు ముందు, తర్వాత, డిస్ట్రిబ్యూటరీ, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సి న, చేయకూడని, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌లు పంపిణి చేశామన్నారు. సెక్టోరియల్ అధికారులు కనీసం మూడు సార్లు ప్రతి పోలింగ్ స్టేషన్ కు వెళ్లి మౌళిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. తమ పరిధిలోని ప్రతి పోలింగ్



స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్, పోలింగ్ స్టేషన్ నంబర్, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి కనీస వసతుల కల్పన, విద్యుత్, మంచినీరు, ఫర్నిచర్, టాయిలెట్స్, పోలింగ్ స్టేషన్ లలో సైనేజ్‌లు, వీల్ చైర్లు మంగళవారం సాయ ంత్రం కల్లా కల్పన ఉండేలా చూసు కోవాల న్నారు. పోలింగ్ కేంద్రాలలో వసతులు, భోజన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి న బాధ్యత మండల ప్రత్యేక అధికారులదని తెలిపారు. ప్రతి సెక్టార్ అధికారికి 10 నుండి 15 పోలింగ్ స్టేషన్లు కేటాయించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్‌లో ఎలాంటి రాతలు ఉండకూడదని, 100 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, సామాగ్రి ఉండకుండా పర్యవేక్షించాలని తెలిపారు. డిస్ట్రిబ్యూ య్యటర్ సెంటర్‌లో సెక్టార్‌కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామాగ్రి పంపిణి, సెక్యూర్టీతో అధికారులకు సామాగ్రి పంపిణి, సెక్యూరిటీతో ఈవిఎం లు, వివి ప్యాట్‌లు జరిగి కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరాలని తెలిపారు. పోలింగ్ రోజు 30న ఉదయం 4 గంటలకు ఈవిఎం, వీవీ ప్యాట్‌లు జరిగి కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ స్టేషన్లకు చేరాలని, ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం కావావలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు డిఆర్డీఓ నాగ పద్మజ, ప్రేమలత, వెంకయ్య, సెకో ్టరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మవద్దు

## -రెడ్డి సామాజిక వర్గానికి అండగా ఉంటాను.... బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు....

*తొర్రూరు,నవంబర్ 27,ప్రభాతవార్త,*

కాంగ్రెస్ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని రెడ్డి సామాజిక వర్గానికి అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.డివిజన్ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్స్ లో సోమవారం జరిగిన తొర్రూరు పట్టణంలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితం లో ఏ ఒక్కరికి కూడా అన్యాయం, మోసం, చేయలేదని,తన దగ్గరకు వచ్చే పోలీస్ కేసుల యినా లాండ్ లిటిగేషన్ కేసులయినా ఆయా డిపార్ట్మెంట్ వాళ్లకు న్యాయం ఉంటేనే సపోర్ట్ చేయమని అడుగుతానని వాళ్ళు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అయినా మన పార్టీ వాళ్ళు అయినా,



అన్యా యాన్ని తాను ఎప్పుడు కూడా సమర్థించ లేదని అన్నారు.అందుకే గత ఎన్నికల్లో జంగా రాఘవరెడ్డి పోటీ చేసినా రెడ్డి సోధరులంతా సరే తనకే సపోర్ట్ చేశారనీ ఆయన గుర్తు చేశారు.రెడ్డి సోదరులంతా ఎక్కువశాతం వ్యవసాయ ఆధిరిత పనులే చేస్తారని,మరి ఈ రోజు మన్ బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే దిశగా సాగుతుందని ఆయన అన్నారు.ప్రతి రైతు గుండె మీద చెయ్యివేసుకొని ప్రశాంతంగా నిద్రపోయే రోజు కోసమే మన కెసిఆర్ ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతు న్నదని ఆ దిశగానే తీసుకొచ్చిన పథకాలే రైతు బంధు,రైతుభీమా,24 గంటల ఉచిత కరెంట్ ధాన్యానికి వేల మద్దతు ధర రైతే రాజు ఇదే మన తెలంగాణ ప్రభుత్వం నినాదం అని ఆయన తెలిపారు.రెడ్డి సోమదరులను తనకు అత్యంత ఆత్మీయులు అని తొర్రూరులో 1 ఎకరా లాండ్ తీసుకొని ఫంక్షన్ హాల్ కట్టిస్తామని,ఆర్థికంగా వెనుకబడిన రెడ ఇడ సామాజిక వర్గంలోని యువతీ యువకులకు వారి వారి నైపుణ్యాలకు తగిన విధంగా శిక్షణ ఇప్పించి వారికి మంచి కంపనీ లలో ఉద్యోగాలు ఇప్పించే భాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు.అభివృద్ధిలోనూ సంక్షేమంలోనూ అన్ని రకాలుగా,అన్ని వర్గాలకు న్యాయం చేసే మన టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని మనమందరం కూడా ఓటు వేసి మళ్లీ బిఆర్ఎస్ ప్రభాత్వాన్ని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా హైజరైన రెడ్డి సోదరులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య ట్రస్టు చైర్మన్ డా.ఎన్.సుధాకర్ రావు గారు మరియు డా.రాజేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,కిషోర్ రెడ్డి,నర్సింహా రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండను అభివృద్ధి పథంలో నడిపాను

## - మరోసారి అవకాశం ఇవ్వండి సంపూర్ణ అభివృద్ధి బాధ్యత నాదే
## - నెక్కొండలో జోరుగా సాగిన పెద్ది ప్రచారం

*నెక్కొండ, నవంబర్ 27, ప్రభాతవార్త*

గెలిచిన ఐదేళ్లలో నెక్కొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీర్చిదిద్దానని మరోసారి అవకాశం ఇస్తే సంపూర్ణంగా అభివృద్ధి చేసి తీరుతామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిఅన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నాగారాం, చిన్న కోర్పోలు, మడిపల్లి, వెంకట్‌నాయక్‌తండా, పెద్దకోర్పోలు, నెక్కొండ తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డికి బోనాలు, బతుకమ్మలతో పాటు డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తేనే ప్రజాధారణ ఉంటుందని ప్రతి ఒక్కరు నాపై విశ్వాసంతో ఓటు వేసి గెలిపిస్తే వారి రుణం తీర్చుకున్నానన్నారు. మరోసారి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. మాటలు తప్ప చేతలు లేని ప్రతిపక్ష నాయకులను ఇళ్లకే పరిమితం చేయాలన్నారు. మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వామనేని నిధులు తెచ్చేది తానే అన్నారు. నెక్కొండలో గోదాముల నిర్మాణం. చెక్‌డ్యాములు, వాగులపై



వంతెనలు నిర్మించి మండల ప్రజల రుణం తీర్చుకున్నానన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, పల్లె దావఖానాలు, మహిళా బిల్డింగ్‌లు ఇవ్వడమే కాకుండా ఉచిత కుట్టు శిక్షణ నేర్పి కుట్టు మిషన్లు పంపిణి చేసి ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేసే బాధ్యత నాదే అన్నారు. మీ బిడ్డగా మరొకసారి ఆశీర్వదిస్తే దీర్ఘకాలం రుణపడి ఉండి ప్రజాసేవ చేస్తానన్నారు. ఈ ప్రచారంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, సొసైటిల చైర్మన్లు మారం రాము, జనగం సంపత్‌రావు, నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్ నబీ, సంగాని సూరయ్య, కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు–2023 సజావుగా నిర్వ హించ డానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల వ్యయ, సాధారణ పోలీస్ పరిశీలకులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల నోడల్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన డీసీపీ సీతారాంతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశానికి జనగామ జిల్లాకు సంబం ధించిన ఎన్నికల వ్యయ, సాధారణ, పోలీస్ పరిశీలకులు రవిష్ గుప్తా, రమణ సరస్వతి, తులేశ్వర్‌ప్రసాద్, గన్నత్‌ఝూ, సుజిత్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు–2023 సజావుగా నిర్వహించ డానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా ఏవిషయంలో కూడా డివియేషన్ లేకుండా వెంట వెంటనే షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని సంబంధిత పోలీసు అధికారులను, నోడల్ అధికారులను వారు ఆదేశించారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

## -హరినామస్మరణతో మార్మోగిన శివాలయాలు
## -భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

*పరకాల, నవంబర్ 27, ప్రభాతవార్త*



కార్తీక మాసం రెండవ సోమవారం, కార్తీక పౌర్ణమి సంద ర్భంగా పట్టణంలోని శైవక్షేత్రాలు హరినామ స్మరణలతో మారుమ్రోగాయి. భక్తులు కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున లేచి తల స్నానాలు చేసి పరమేశ్వరున్ని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.అలాగే కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులు ఉపవాసం ఉంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి సాయ ంత్రం కార్తీకదీపం వెలిగించి ఉపవాస దీక్షను విరమించారు. అదే విధంగా పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రధానంగా భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జామున నుంచే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు,విశేష సేవలు జరిగాయి. రాత్రి చంద్ర దర్శనం, జ్వాలాతోరణం, ప్రాకారోత్స వం తదితర కార్యక్ర మాలు నిర్వహించారు .పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు అందు కున్నారు.

**మహా అన్నదానం.....**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పౌర్ణమి పురస్కరించుకొని అన్న దాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.అన్ని దానాల కన్నా అన్న దానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలి

*దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త*



ఎన్నికలు ప్రశాంతంగా జరిగేవిధంగా ప్రజలు సహకరించాలని స్థానిక ఎస్ఐ పరమేష్ అన్నారు. మండల కేంద్రం పోనకల్, బిక్కాజిపల్లి, నాచినపల్లి, శివాజీనగర్, వెంకటాపురం గ్రామాల్లో సోమవారం బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కావత్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అందరు సహక రించాలన్నారు. ఓటు హక్కును కలిగిన వారు ప్రశాంత వాతావరణంలోకి వెళ్లి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.